


'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 10+8+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16

సంచిక: 232

ఆదివారం 12-11-2023

SIMULTANEOUSLY PRINTED AT WARANGAL | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

కారు గుర్తు కే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం



సాధించింది చాలా ఉంది.

- నెర్రెలు బారిన నేలలకు సాగు నీరు
- గృహాలకు, పంటలకు, పరిశ్రమలకు నాణ్యమైన 24 గంటల కరెంటు
- రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి త్రాగు నీరు
- మైనారిటీలకు సురక్షిత రాష్ట్రంగా తెలంగాణ
- బతుకమ్మ పండుగకు అంతర్జాతీయ గుర్తింపు
- దేశంలోనే తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానం
- పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ
- పేదింటి పెళ్లిళ్లకు ఆర్థికంగా అండ
- వృద్ధులకు ఆత్మగౌరవ జీవనానికి, స్వావలంబనకు ఆసరా
- దేశానికే ధాన్యాగారంగా తెలంగాణ
- రైతు బీమా తో రైతుల కుటుంబాల భవిష్యత్ కు భ రోసా
- రుణ మాఫీతో రైతన్నలకు చేయూత
- ఎల్లవేళలా అందరికీ అందుబాటులో వైద్య సదుపాయం
- గర్భిణులు, తల్లీ, బిడ్డల సంపూర్ణ ఆరోగ్యం
- హైదరాబాద్ - దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరం
- రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించడం

సాధించాల్సింది ఇంకా ఉంది.

- అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా తెలంగాణలోని గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం
- భారతదేశ సాంస్కృతిక రాజధానిగా హైదరాబాద్
- తలసరి ఆదాయంలో తెలంగాణా ఆసియాలోనే అగ్రస్థానాన్ని అందుకునేలా చేయడం
- యువత తమ బంగారు భవిష్యత్తు నిర్మించుకోవడానికి అత్యంత అనువైన రాష్ట్రంగా తెలంగాణ
- భారత ఆహార శుద్ధి రంగంలో తెలంగాణను దేశంలో ముఖ్య కేంద్రంగా చేయడం
- హైదరాబాద్‌ను గ్లోబల్ హెల్త్‌కేర్ డెస్టినేషన్‌గా మార్చడం
- హైదరాబాద్‌ను ఆసియాలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మార్చడం
- ప్రపంచస్థాయి నాయకులను తయారు చేసే విధంగా విద్యా వ్యవస్థను రూపొందించడం
- తెలంగాణను అంట్రప్రెన్యూర్‌షిప్‌కు అత్యంత ప్రోత్సాహక రాష్ట్రంగా మార్చడం
- ప్రపంచంలోని ప్రతి ఫార్చ్యూన్ 500 కంపెనీ కేంద్రం హైదరాబాద్ లో ఉండేలా చూడడం
- రాబోయే ప్రపంచస్థాయి సాంకేతిక ఆవిష్కరణలకు తెలంగాణను కేంద్రంగా మార్చడం



ఆలోచించి ఓటేద్దాం..
అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దాం.



భారత రాష్ట్ర సమితి

కారు గుర్తు కే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కాపు/41/5'11" / (Unmarried, Govt. ఆఫీసర్, 75,000/- PM, దృష్టిలోపం) గల వరునికి, కేవలం వివాహం అలన్యమైన 30yrs పై బడిన Unmarried హిందూ వధువు కావలెను. Ph: 9177904999 (No Brokers). [H-793612]

రెడ్డి/32y/5'9"/M.Tech/MS/10 లక్షలు నెలకు/60Cr ప్రాపర్టీ Only Sonకి వధువు కావలెను. డైరెక్ట్. No Brokers. 8019468462, 8897213126 [H-793430]

40 సం॥ వయసు కలిగి, అవివాహితుడైన PG చదివిన 5.7" ఎత్తు, 25 లక్షల ఆదాయం, హైదరాబాద్‌లో సెల్ఫ్ ఎంప్లాయి వరునికి వధువు కావలెను. సం॥ 9985637279 [WB-30813]

రెడ్డి: OC/30/5'8"/B.Tech/4 Lakhs. pm/ కోట్ల ఆస్తి/ వరుడికి మంచి వధువు కావలెను. వెరివెరి అర్జెంటు. Ph: 6303293337, వాట్సప్: 8187053655 [H-14034]

SC మాల & క్రిస్టియన్ M.Tech/C.Govt. కస్టమ్స్ ఇన్స్‌పెక్టర్/ 80,000- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 9676995093 [H-14034]

SC మాదిగ & క్రిస్టియన్ B.Tech(సివిల్)/ Govt A.E.E/ R&B Dept/ 85000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 9676995093, 9703978131 [H-14034]

క్రిస్టియన్ మాల: B.Tech/ C.Govt మేనేజర్ / SBI/ 70,000/- pm/ 5'10" ఎత్తు/ 30 సం॥ల వెల్‌సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. Ph: 8790016395 [H-14034]

రెడ్డి హైప్రొఫైల్: 30 బిజినెస్ ఫ్యామిలీ *PG, 28, జాబ్ * రెడ్డి, USA, 32 డివోర్స్ *డాక్టర్, రెడ్డి, 36, డివోర్స్ *వ్యాపారవేత్త 51, విడో *రెడ్డి దేశ/విదేశీ ఫస్ట్, సెకండ్ అలస్యం Matches కోసం Contact: 6304826162 [H-14034]

36 సం.ల/బిజినెస్ చేస్తున్న ప్రాపర్టీ ఉన్న వరుడుకి రెండవ/విడో పిల్లలు ఉన్న వారు అయినా సంప్రదించండి. జౌరీ, కుల ప్రసక్తి లేదు. ఫోన్ : 6301055248, 8331825043 [HA-30284]

రెడ్డి:33/ 5.6/ Govt.Job /35,000/P.M. వరుడికి రెడ్డి/B.Tech/జాబ్ చేస్తున్నా ok. అందమైన వధువు కావలెను. డైరెక్ట్‌గా సం.ప్ర॥99637 93636. [L-798904]

Reddy/40/5.6/B.Tech Software employee good salary any 1st and 2nd FAIR అందమైన అమ్మాయి తోడుకు కావలెను. Direct contac t: 73375 86682 [L-798903]

వైశ్య(డైరెక్ట్) 52/5'3 లేట్ మ్యారేజ్ B.A.,B.L. బిజినెస్ చేస్తున్న వెల్‌సెటిల్డ్ వరునికి వధువు కావలెను. (1లేదా 2వ మ్యారేజి) A.P., W.G.Dist., తణుకు. సంప్ర: 93812 12746. [P-1871]

★

అమ్మాయి కావలెను అన్ని కులాలు 1వ చదువు అవసరం లేదు. కోమట్ల అబ్బాయి 35, M.Sc., M.Ed., ప్రైవేట్ లెక్చరర్ 18 వేలు, ఆస్తి 40 లక్షలు, నల్లగొండ. : 9121325068 [Y-772549]

వరుడు కావలెను



కుల ఆస్తి పట్టింపు లేదు/బిజినెస్, జాబ్, 2L/PM 6 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. ముఖాముఖి కల్పించబడును. ఇల్లరికం OK ఖచ్చితంగా కుదుర్చబడును. Ph: 9704477206 [H-793384]

రెడ్డి/45yrs/ కుల పట్టింపులేదు/ ఫెయిర్/ovt. ఎంప్లాయ్, 1 లక్ష K (PM), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, స & సొంత 3 ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok). సంప్ర: 8374802603 [H-793612]

కాపు/35 yrs/ కుల పట్టింపులేదు/2nd మ్యారే, Govt. ఎంప్లాయ్, 70K (PM), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, బిజినెస్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok). సంప్ర: 9492081545 [H-793612]

డైవర్స్ 2వ పెళ్లి/36 yrs, Govt. ఎంప్లాయ్, 2,00,000/- (pm), వెల్‌సెటిల్డ్, కుల ప్రసక్తిలేని అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా Ok). సంప్ర: 8332006483 [H-793612]

39 yrs/ డైవర్స్/ 2వ పెళ్లి/Govt. ఎంప్లాయ్, 2,50,000/- (pm), వెల్‌సెటిల్డ్, కుల ప్రసక్తిలేని అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా Ok). సంప్ర: 7386550413 [H-793612]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి New York, BE, MS, 27, 6' 1", 100 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 6', Data Analyst, 80 K, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Atlanta, BE, MS, 29, 6', Engineer, 110 K, H1, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 29, 6' 1", Software Developer, 140 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Govt, MBA, 27, 5' 3", 18 L P/A, 18 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, MBA, 26, 5' 3", Hyderabad, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 26, 5' 6", SWE, 130 K, H1, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK BE, MBA, 26, 5' 6", 5 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి New York, BE (NIT), MS, 28, 6', Associate, 200 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 8", Sr SWE, 160 K, 30 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 29, 5' 8", Sr Analyst, 31 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 11", PG Doctor, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 4", SWE, 22 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 5", Analytics, 50 Crores, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Sanjose, BE, MS, 28, 5' 3", Project Engineer, 150 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BDS, MDS, 28, 5' 8", Dental Doctor, 20 Crores, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

రెడ్డి/విడో/57/5'5"/V.Fair/Govt (HM)/25 ఎకరాల కొబ్బరి తోటలు/సొంత ఇల్లు రెంట్స్/2 L/PM గల ఏ బాదరబందీలేని సాంప్రదాయక వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 9492718486 [H-793384]

చౌదరి/విడో/55y/తెల్లనిచాయ/తక్కువ చదువు/చిన్న ఉద్యోగం/2 ఇల్లులు గల వెల్ సెటిల్డ్ ఒంటరి వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 8977079749 [H-793384]

కాపు/కుల పట్టింపు లేదు/2వ పెళ్ళి/53y/విడో/సొంత ఇల్లులు/ రెంట్స్/పిల్లలు లేరు/సొంత ప్రాపర్టీ ఎలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్). Ph: 7799083500, 7386660643 [H-793384]

FC/విడో/60y/5'4"/Fair/రిటైర్డ్ పెన్షనర్/సొంత ఇల్లు & రెంట్స్/5 ఎకరాల పొలం/మంచి ఆర్థిక స్థోమత గల వెల్ సెటిల్డ్ వధువుకు మంచి స్నేహస్వభావం గల వరుడు కావలెను. కులప్రసక్తి లేదు. Ph: 7095845789 [H-793384]

కమ్మ/38y/5'5"/Bank Employ/Fair/80 వేలు నెలకు/20Cr ప్రాపర్టీ కల్గిన అందమైన వధువుకి Job/Business చేయు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 7396608019, 8019484384 [H-793430]

రెడ్డి/58y/5'3"/సొంత కోళ్లఫారం/2 లక్షలు నెలకు/20 ఎకరాల తోట కల్గిన విడో వధువుకి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 8019484384, 7396608019 [H-793430]

రెడ్డి/26 / 5'5" /M.Tech / 3 Lakhas PM/ 10Cr వధువుకి వరుడు కావలెను. డైరెక్ట్. No Brokers. Ph: 8897213126, 8019468462 [H-793430]

రెడ్డి/27y / 5'4 / B.Tech/MBA/SWE/ 18L P/A/Own Plots కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9848226983. [H-793526]

కుల పట్టింపు లేదు/విడో/55y/Guntur/లెక్చరర్/ Own House Rents/Well Settled/పిల్లలు పుట్టే అవకాశం ఏకైక వధువుకు Fc/Bc వరుడు కావలెను (పిల్లలున్నా Ok) ఫోన్: 7997175138. [H-793526]

2వ పెళ్ళి/రెడ్డి/కులప్రసక్తి లేదు/40y/PG/Govt ఆఫీసర్/ 3L P/M సొంత ఇల్లు+కారు పిల్లలు లేరు కోట్ల ఆస్తి గల V. ఫెయిర్ వెల్‌సెటిల్ వధువుకు వరుడు కావలెను (పిల్లలున్నా & ఇల్లరికం Ok) ఫోన్: 7898218324. [H-793526]

రెడ్డి/25y/5'5/M.Tech/22L P/A/6 ఎ॥ ఫార్మ్ ల్యాండ్ Own House గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను ఫోన్: 9553652167. [H-793526]

క్రిస్టియన్ 2వపెళ్లి/ కులప్రసక్తి లేదు/ B.Tech/ SWE/ టీమ్‌లీడర్/75000/- pm /5'4" ఎత్తు/32 సం॥ల పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [H-14034]

2వ పెళ్లి: 52yrs/ 60,000/- pm/ Own House/ 20 ఎ॥రాల వరి పొలాలు గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. ఇల్లరికం అయినా OK Ph: 9381250286 [H-14034]

యాదవ: B.Tech/(సివిల్)/ఏకైక కుమార్తె/ C.Govt. బ్యాంక్ P.O/ కెనరాబ్యాంక్/5'4" ఎత్తు/ 25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [H-14034]

రెండో పెళ్లి: 62y& 60y& 58Y& 56& 54Y& 53Y& 51y& 50y& 48y& 47y& 46y& 44y& 43y& 42y& 40y& 39y& 37y& 35y& 33y& 31y& 30y& 28y& 26y& 25y "మాసేవా" (Sinec: 1998). Ph/WA: Ph: 9291503949 [H-14034]

BC-C, 34, ఫెయిర్, డాక్టర్, MD, DM, న్యూరాలజీ, గవర్నమెంట్ హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు MD, DM, IAS/IRS వరుడు కావలెను. నో క్యాస్ట్. ✆ 9848 775 773. [B-1263160]

SC-మాల, హిందూ 2nd మ్యారేజ్ వయస్సు 39 H-5'3" M-Tech., ప్రైవేట్ జాబ్, జీతం : 80 వేలు, వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయి కావలెను. (హిందూ (or) క్రిస్టియన్స్ పర్వాలేదు) ✆ : 77949 11019 [R-1151815]

వేదికలు



Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189438]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 [HA-14131]

మైత్రి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys 3Cr to 300 కోట్ల Matches చూడబడును. Fast Settlement Local/ Abroad/ Business. G.S.Reddy. Ph: 8019468462, 8897213126 [H-793430]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, యాత శ్రీశైవ, మా కష్టమర్లకు శ్రేయోభిలాషులకు, దీపావళి శుభాకాంక్షలు "శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో, DSNR, HYD వ్యవస్థాపకురాలు: స్వర్గీయ ఎస్.శారదా గౌడ్, ఎస్. రాములు గౌడ్ ఫోన్ 8790690909. [H-793526]

క్రిస్టియన్ మాల మాదిగ లేట్ మ్యారేజెస్ & సెకండ్ మ్యారేజెస్ వధూవరులకై సంప్ర: Ph: 8790016395 [H-14034]

Fast Settlement-పెళ్లి సంబంధాలు-అన్ని కులాలు-అన్ని ప్రాంతాలు. సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్ VIPవారికిPersonal Service చేస్తాము. పూర్ణ మ్యాట్రిమోని,తిరుపతి, Cont: 7093722724. [T-1969]

ఫ్రీ రిజిస్ట్రేషన్ యాప్‌ని డౌన్లోడ్ చేసుకొని మీకు నచ్చిన పెళ్ళి సంబంధం మీరే చూసుకోండి. www.rohinimarriagelines.com ✆ 94418 29644, 98490 58673, 94407 85888 (W) [B-950]

★

కుల పట్టింపులు లేని 1,2 & Late వరునికి / వధువునకు & ఇంకా పెళ్లికాని (రెడ్డి కులం) వరులకు & పేదింటి వధువులకు పెళ్లి సంబంధాలు చూడడం మా ప్రత్యేకత. Ph: 8019965137 / 8121065137 [H-788389]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

AP+TS+Metros: (Chennia + Bengaluru + Delhi + Mumbai)	1800/- for 4 Lines 485/- Extra Line
Andhra Pradesh: (Incl. Hyd)	1350/- for 4 Lines 375/- Extra Line
Telangana (Incl. Hyd)	1100/- for 4 Lines 300/- Extra Line

* Color 25% Extra | గమనిక: ప్రకటనలపై 5% GST అదనం

హైదరాబాద్ : 99122 25453 | వరంగల్ : 99516 02872
మెదక్ : 99122 25456 | నల్గొండ : 95055 08382
నిజామాబాద్ : 99122 20764 | మహబూబ్‌నగర్ : 99516 02829
కరీంనగర్ : 97059 33396 | ఖమ్మం : 99516 02868

సాక్షి టవర్స్, రోడ్ నం.1, బంజారాహిల్స్, Hyd ✆ 040-23256000 Ext: 6235/6238
Cell : 9912225453, umail2sakshi.ads@sakshi.com

కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్‌ను స్వాగతిస్తున్నాం



సమావేశంలో మాట్లాడుతున్న శేషు

విద్యారణ్యపురి: కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను స్వాగతిస్తున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు తెలిపారు. హనుమకొండలో శనివారం నిర్వహించిన సంఘం నాయకుడు సతీష్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో శేషు మాట్లాడారు. ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని, బీసీ సబ్ ప్లాన్ రూపొందిస్తామని, బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తామని, ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తామని, వృత్తిదారులకు రూ.10 లక్షల రుణం ఇస్తామని, బీసీల రిజర్వేషన్లు పరిరక్షిస్తామనే భరోసా, వివిధ కుల సంఘాలకు ఇచ్చిన హామీలను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. అయితే, పూలే విదేశీ విద్యాజ్యోతి పథకంపై కూడా స్పష్టమైన హామీ ఇస్తే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. బీసీలకు 34అసెంబ్లీ సీట్లు ఇస్తామని హామీ ఇచ్చి 23 సీట్లు మాత్రమే ఇచ్చారని వాపోయారు. సమావేశంలో వినయచారి, యశ్వంత్, నరేందర్ పాల్గొన్నారు.


విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వాలు



అమరవీరుల సంస్మరణ సభలో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు

కేయూ క్యాంపస్: విద్యారంగ అభివృద్ధిని పాలకవర్గాలు విస్మరించాయని, విద్యారంగాన్ని విధ్వంసం చేశాయని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆజాద్ విమర్శించారు. కాకతీయ యూనివర్సిటీలోని లైబ్రరీ ఆవరణలో శనివారం నిర్వహించిన విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యా, ఉద్యోగాల కల్పనలో రాష్ట్రంలోని బీఆర్‌ఎస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల సందర్భంగా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మోదీ, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పిన కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. తొలుత అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహారావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్, బాధ్యులు అలువాల నరేష్, ప్రవీణ్, వినయ్, కేయూ బాధ్యులు అభిరాం, రమేష్, అశోక్, సంగీత కావేరి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ కూటమి విజయంపై హర్షం



స్వీట్లు పంపిణీ చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

కేయూ క్యాంపస్: హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో ఈనెల 10న జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) కూటమి విజయం సాధించిందని ఎస్‌ఎఫ్‌ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మంద శ్రీకాంత్ తెలిపారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, కార్యకర్తలు శనివారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు, సామాజిక సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ పోరాటాలు చేస్తున్నట్లు చెప్పారు. మతోన్మాద సంఘాలు ఎన్ని కుట్రలు చేసినా సెంట్రల్ యూనివర్సిటీలోని విద్యార్థి సంఘం ఎన్నికల్లో గెలవలేకపోయారని విమర్శించారు. కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్షుడు సభావత్ హాథీరాం, సహాయ కార్యదర్శి స్టాలిన్, బాధ్యులు అనూష, ప్రవళిక, శిరీష, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలు కాపాడాలి

- సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సుదర్శన్ రెడ్డి



సదస్సులో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి

హన్మకొండ : ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలు కాపాడాలని సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ నక్కలగుట్టలోని హోటల్ హరిత కాకతీయలో శనివారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 'పదేళ్ల తెలంగాణ–ప్రజల ఆకాంక్షలు–కర్తవ్యాలు' అనే అంశంపై హనుమకొండ, వరంగల్ జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జస్టిస్ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఉద్యమాలలో సందేశాలు కాకుండా సంభాషించుకునే విధానం మేలు చేస్తోందన్నారు. అభివృద్ధి చెంది కొనుగోలు శక్తి పెరిగితే రేషన్ కార్డులు, పెన్షన్‌లు అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. భూములు, ఆస్తులు ప్రభుత్వానివి కావని అవి ప్రజలవి అని అందుకే వాటిని పబ్లిక్ ప్రాపర్టీ అంటారని, ప్రజల ఆస్తిని ప్రజల కోసం ఉపయోగించాలన్నారు. పదేళ్ల కాలంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అన్యాక్రాంతమైన భూములు, సంపద ఎవరి చేతుల్లోకి వెళ్లిందనే అంశంపై చర్చించాలన్నారు. తెలంగాణలో మేధావి వర్గం మౌనంగా ఉండడమేంటని ప్రశ్నించారు. మేధావులు, విద్యావంతులు, యువకులు, విద్యార్థులు ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. సమాజ హితం కోసం నిబద్ధతతో ప్రజలను చైతన్యం చేస్తున్న సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ ప్రజలను జాగృతం చేసే సదస్సులో పాలు పంచుకోవడం సంతోషకరమన్నారు.సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అణచివేతపై ప్రతిఘటన చేసే భావాలు, పాలకుల దుర్మార్గాలపై ప్రశించే హక్కు ప్రజలకు ఉండాలన్నారు.తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నికల కోసమే మాట్లాడి ఊరుకోదని పాలన మారిన తర్వాత కూడా సామాజిక, ప్రజాస్వామ్య పాలన కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు.

సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ.. తెలంగాణలో అప్రకటిత సెన్సార్‌షిప్ (నిర్బంధం) కొనసాగుతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించినప్పుడు చూడనివ్వలేదని, ఇప్పుడు మేడిగడ్డ కుంగిన చూడడానికి అవకాశం ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. సినిమా సెట్టింగ్ లాగా ప్రాజెక్టు నిర్మాణం చేశారని, నాణ్యత డొల్ల అని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ రేడియోలాంటి వారని రేడియో చెప్పిందే వినాలని, మనం చెప్పేది అది వినదని.. సీఎం కేసీఆర్‌ది వైఖరి కూడా ఇదేనన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ ఒక్కటేనని, వీటిని పాతరేసేందుకు పౌర సమాజం మేల్కొనాలని పిలుపునిచ్చారు. సుప్రీం కోర్టు న్యాయవాది నిరూప్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో పౌర సమాజం మార్పు కోరుకుంటుందని, ఇక్కడ ప్రజలే విజయం సాధిస్తారన్నారు. తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కమిటీ కో కన్వీనర్లు కన్నెగంటి రవి, కరుణాకర్ రెడ్డి, అంబటి నాగయ్య, రవిచంద్ర, మైస శ్రీనివాస్, వీ.సీ.కే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, టీ.పీ జాక్ నాయకులు బి.రమాదేవి, ప్రజా సంఘాల నాయకులు సాయిని నరేందర్, నల్లెల రాజయ్య, సోమ రామమూర్తి, చింతకింది కుమారస్వామి, చాపర్తి కుమార్ గాడ్గే, దిడ్డి ధనలక్ష్మి, శాగంటి మంజుల, కేడల ప్రసాద్ పాల్గొన్నారు.



పాల్గొన్న వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు

పేలుతున్న బాణసంచా ధరలు

ఎన్నికల నేపథ్యంలో 40 శాతం పెరిగిన ధరలు

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలో దీపావళి టపాసుల ధరలు చుక్కలనంటుతున్నాయి. చిన్న పిల్లలు ఇష్టాన్ని ఆసరాగా చేసుకుని విక్రయదారులు భారీగా ధరలు పెంచేస్తున్నారు. పైగా ఎన్నికల సీజన్‌కావడంతో అసలు ధర కంటే 40 శాతం ఎక్కువగా అమ్ముతున్నారు. 7 ట్రిజెండ్ వాలా గిఫ్ట్ ప్యాక్ ధర ప్రస్తుతం మార్కెట్ రూ. 2,000 నుంచి రూ. 3 వేల వరకు విక్రయిస్తున్నారు. గతంతో పోలిస్తే పట్టణంలో బాణసంచా దుకాణాల సంఖ్య తగ్గిందని అధికారులు తెలుపుతున్నారు. ఎన్నికల సమయంలో ధరలు పెంచడం సరికాదని మానుకోట ప్రజలు వాపోతున్నారు.

వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

టపాసుల కొనుగోలు సమయంలో వినియోగదారులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. కొనుగోలుకు సంబంధించి తప్పనిసరిగా టపాసుల బిల్లును అడిగి తీసుకోవాలి. అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 101, ఆఫీస్ నంబర్ 08719–240101 నంబర్‌లకు ఫోన్ చేసిన ఖచ్చితమైన సమాచారం అందించాలి. దీని వల్ల వెంటనే అగ్రిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని భారీ నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటారు.



ఎన్టీఆర్ స్టేడియంలో టపాసుల దుకాణాలు

ధరలు పెరిగాయి..



దీపావళి పండుగ అంటే టపాసులు గుర్తుకు వస్తా యి. మానుకోట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన టపాసుల షాపుల్లో గత ఏడాది కంటే ఈ సారి ధరలు ఎక్కువ పెరిగాయి. కొనుగోలు చేయాలంటే భయమేస్తుంది.

– భరత్, మానుకోట పట్టణ వాసి

ఒప్పుకున్న పనులు చేసే బాధ్యత నాది

- రూ.50 స్టాంప్‌పై బీజేపీ అభ్యర్థి ప్రహ్లాద్‌తో సంతకం చేయించుకున్న గ్రామస్తులు

గోవిందరావుపేట : 'నేను ఎమ్మెల్యే కాగా, ఇప్పుడు ఒప్పుకున్న పనులు చేసే బాధ్యత నాది' అంటూ ములుగు బీజేపీ అభ్యర్థి అజ్మీరా ప్రహ్లాద్‌నాయక్ సంతకం చేసిన రూ.50 స్టాంప్ పేపర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో చల్వాయి గ్రామంలో పలువురు... ప్రహ్లాద్ దగ్గరికి వచ్చి 'మా ఊరికి ఏయే పనులు చేస్తావో చెప్పి రూ.50 స్టాంప్‌పై సంతకం చేస్తే మా ఓట్లు మీకే వేస్తాం' అంటూ చెప్పారు. దీంతో ఆయన స్పందించి అప్పటికప్పుడు స్టాంప్ పేపర్ తెప్పించి 9 రకాల పనులు చేస్తానని, వాటి వివరాలు రాసి సంతకం పెట్టాడు. ఆ స్టాంప్ పేపర్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



ములుగు బీజేపీ అభ్యర్థి ప్రహ్లాద్ సంతకం చేసిన స్టాంప్ పేపర్

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి

- టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం
- గ్రీన్‌ఫీల్డ్ రైతుల పోరాటానికి అండగా నిలుస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న కోదండరాం

పరకాల : తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకే తెలంగాణ జనసమితి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తునట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ పి. కోదండరాం స్పష్టం చేశారు. అదే విధంగా పరకాల నియోజకవర్గంలో గ్రీన్‌ఫీల్డ్ రైతుల పోరాటానికి అండగా నిలుస్తామన్నారు. స్థానిక గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని కేసీఆర్ సర్కార్ తెలంగాణలో ఇసుక మాఫీయా, భూ మాఫీయాకు పాల్పడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి గెలుపును కోరుతూనే పరకాల అసెంబ్లీలో నామినేషన్లు వేసి గ్రీన్ ఫీల్డ్ బాధితుల పోరాటానికి మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రీన్ ఫీల్డ్ రైతుల పోరాటానికి కాంగ్రెస్ పక్షాన పోరాటం చేస్తామన్నారు. పరకాల జిల్లా కాకపోవటానికి స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కూడ ప్రధాన కారణమన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. భూములు కోల్పోయిన బాధితులకు టెక్స్‌టైల్ పార్క్‌లో ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వకపోవడం అన్యాయం అని విమర్శించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ సభ్యుడు శ్రవణ్, కాంగ్రెస్ నాయకులు దొమ్మాటి సాంబయ్య, కొలుగూరి రాజేశ్వర్‌రావు, రంజాన్ అలీ, మంద రాంచందర్, కొయ్యడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీతంపేటలో 'ప్రత్యేక' బతుకమ్మ



బతుకమ్మలతో వస్తున్న మహిళలు, గ్రామస్తులు (ఫైల్)

- రేపట్నుంచి ఉత్సవాలు షురూ
- మూడ్రోజుల పాటు వేడుకలు

హసన్‌పర్తి: సీతంపేట గ్రామం 'ప్రత్యేక దీపావళి బతుకమ్మ' వేడుకలకు సిద్ధమైంది. ఇక్కడ మూడ్రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. గ్రామంలోని నేతకాని కులస్తులు ఈ వేడుకల్ని నిర్వహించడం ప్రత్యేకత. మూడ్రోజులపాటు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొననుంది. రెండు వందల ఏళ్ల నుంచి ఈఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నేతకాని కులస్తులు పేర్కొంటున్నారు. గతంలో ఐదు రోజుల పాటు కొనసాగిన ఈ ఉత్సవాలను మూడ్రోజులకు కుదించారు. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న నేతకాని కులస్తులు ప్రతీ దీపావళికి సీతంపేటకు వచ్చి ఉత్సవాల్లో పాల్గొంటారు. కోలాటాల మధ్య ఉత్సవాలు కొనసాగనున్నాయి.

పండుగ జరుపుతారిలా..

దీపావళి బతుకమ్మ వేడుకను పురస్కరించుకుని తొలి రోజు సోమవారం చెరువు నుంచి మట్టిని తీసుకొచ్చి దేవతల ప్రతిమలను(ఎడ్డులు) తయారు చేస్తారు. ఆప్రతిమలను ప్రత్యేక గదిలో ప్రతిష్ఠించి నైవేద్యాలు సమర్పిస్తారు. అనంతరం విశేష పూజలు జరుపుతారు. రెండో రోజు మంగళవారం పురుషులు ఉపవాస దీక్ష చేపడతారు. అనంతరం సాయంత్రం ఇళ్లల్లో ప్రతిష్ఠించిన దేవతామూర్తుల ప్రతిమలను నేతకాని కులానికి చెందిన పురుషులు భారీ ప్రదర్శనగా తీసుకెళ్లి స్థానిక చెరువులో నిమజ్జనం చేస్తారు. అనంతరం చెరువు వద్ద ఉపవాస దీక్ష విరమిస్తారు. ఆతర్వాత చెరువు నుంచి జలాన్ని తీసుకొచ్చి ప్రత్యేక గదిలో పెట్టి పూజలు చేస్తారు. మూడో రోజు బుధవారం మహిళలు గౌరమ్మ(బతుకమ్మ)ను తయారు చేసి భారీ ప్రదర్శనగా బయల్దేరుతారు. మహిళలతో పాటు పురుషులు కూడా బతుకమ్మలు ఎత్తుకుని ముందుకు సాగడం ప్రత్యేకత.



దేవతల ప్రతిమలతో నేతకాని కులస్తులు (ఫైల్)

సాక్షి గ్రేటర్ వరంగల్
(హనుమకొండ - వరంగల్)

ఆదివారం । 12 । నవంబర్ । 2023

న్యూస్‌రీల్

ఆరోగ్యంపై అలసత్వం వద్దు



కాజీపేట: విధి నిర్వహణలో నిత్యం తీరిక లేకుండా గడుపుతున్నప్పటికీ పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై అలసత్వం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ అంబర్ కిశోర్ ఝా పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండలం భీమారంలోని శుభం కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరానికి హాజరైన వైద్యులు ఈసీజీ, 2డీ ఇకో, బీపీ, షుగర్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానసిక వైద్యులు జగదీశ్వర్‌రెడ్డి, సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ, అదనపు డీసీపీ సంజీవ్, ఏసీపీలు డేవిడ్‌రాజ్, రమేశ్‌కుమార్, నాగయ్య, జితేందర్, కిరణ్‌కుమార్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్‌గౌడ్, డా.శేషుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

13న కాళోజీ సోదరుల యాదిసభ

విద్యారణ్యపురి: కాళోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13న కాళోజీ సోదరుల యాది సభను నిర్వహించనున్నట్లు కాళోజీ ఫౌండేషన్ అధ్యక్షుడు నాగిళ్ల రామశాస్త్రి, కార్యదర్శి వీఆర్ విద్యార్థి శనివారం తెలిపారు. హనుమకొండలోని ఇండియన్ రెడ్ క్రాస్ హాల్‌లో నిర్వహించే ఈసభలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్మారక పురస్కారాన్ని ప్రముఖ రచయిత్రి అనిశెట్టి రజితకు, షాద్ కాళోజీ రామేశ్వర్‌రావు స్మారక పురస్కారాన్ని ప్రముఖ ఉర్దూకవి మసూద్ మిర్జా మహేషర్‌కు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సభలో వక్తలుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్, ప్రముఖ కవి, రచయిత్రి నెల్లుట్ల రమాదేవి, ప్రముఖ కవి డాక్టర్ ఎన్వీఎన్ చారి, కాళోజీ ఫౌండేషన్ సంయుక్త కార్యదర్శి పొట్లపెల్లి శ్రీనివాస్‌రావు, కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఆగపాటి రాజ్‌కుమార్, బాధ్యులు పందిళ్ల అశోక్‌కుమార్, పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. స్మారక పురస్కారాల గ్రహీతల పరిచయాన్ని డాక్టర్ కె.రామలక్ష్మి, ఎండీ సిరాజుద్దీన్ చేస్తారని తెలిపారు.

14 నుంచి కార్తీక మాసోత్సవాలు



హన్మకొండ కల్చరల్: వేయిస్తంభాల ఆలయంలో ఈనెల 14న మంగళవారం నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు కార్తీకమాసోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వేయిస్తంభాల దేవాలయం ప్రధానార్చకులు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. శనివారం ఉదయం గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో మాసశివరాత్రిని పురస్కరించుకుని శ్రీరుద్రేశ్వరి రుద్రేశ్వరస్వామివార్లకు కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఉపేంద్రశర్మ మాట్లాడుతూ.. 27న కార్తీకపౌర్ణమి సందర్భంగా దేవాలయంలో లక్షదీపోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు ప్రణవ్, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్లు

అదే బాటలో మరికొంత మంది నేతలు



వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి బీఆర్‌ఎస్ తాజా, మాజీ కార్పొరేటర్లు, పలువురు కీలక నేతలు శనివారం కొండా దంపతుల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తన నివాసంలో నేతలందరికీ కండువాలు కప్పారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ నుంచి రాష్ట్ర నాయకుడు గోపాల నవీన్ రాజు, కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మాజీ కార్పొరేటర్లు కేడల పద్మ, బత్తిని వసుంధర, తత్తరి లక్ష్మణ్, బాసాని శీను, యువ నాయకుడు బిల్ల పవన్, పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్, వైస్ చైర్మన్ సదానందం, జన్ను ప్రసన్న, గోరంటల రాజు, కొక్కుల సతీశ్, తోట వేణు, రామకృష్ణ, శ్రీధర్‌గౌడ్, మబ్బు ప్రవీణ్‌తో పాటు మరో 30 మంది కాంగ్రెస్‌లో చేరారు.

ముగిసిన కళాఉత్సవాలు



కళాఉత్సవ్ పోటీల్లో ప్రదర్శన ఇస్తున్న విద్యార్థి

కాళోజీ సెంటర్ : వరంగల్ జిల్లాస్థాయి కళా ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. 13 మండలాల నుంచి 110 మంది విద్యార్థులను జిల్లాస్థాయికి ఎంపిక చేసి కళా ఉత్సవాలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను న్యాయనిర్ణేతలు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. గాత్ర (శాస్త్రీయ) సంగీతంలో చెన్నారావుపేట సిద్ధార్థ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి బి.శివరాజ్, శాస్త్రీయ నృత్యంలో గీసుకొండ కేజీబీవీకి చెందిన బి.ఐశ్వర్య, గాత్ర సంగీతం (జానపదం)లో రాయపర్తి కేజీబీవీకి చెందిన ఎస్.కల్యాణి, చెన్నారావుపేట సిద్ధార్థ హైస్కూల్ కు చెందిన ఎం.తరుణ్‌కుమార్, జానపద నృత్యంలో అశోక్‌నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.స్వస్థిత, ఆదర్శవాణి పాఠశాల విద్యార్థి ఎం.భరత్, వాయిద్య సంగీతంలో చెన్నారావుపేట కేజీబీవీ విద్యార్థిని సీహెచ్.అమూల్య, శంభునిపేట జీహెచ్‌ఎస్ విద్యార్థిని వి.వెంకట్, విజువల్ ఆర్ట్–2డీలో కరీమాబాద్ జీహెచ్‌ఎస్ విద్యార్థి ఎస్.మనోజ్, విజువల్ ఆర్ట్–3డీలో నల్లబెల్లి కేజీహెచ్‌ఎస్ విద్యార్థి టి.త్రినీష, కరీమాబాద్ జీహెచ్‌ఎస్ విద్యార్థి రాంచరణ్, ఇండిజీనస్ టాయ్స్ అండ్ గేమ్స్‌లో రైల్వేగేటు జీహెచ్‌ఎస్ నుంచి ఎండీ సానియా, కొంకపాక జెడ్పీహెచ్‌ఎస్ నుంచి ఎం.వికాస్, డ్రామాలో అశోకనగర్ కేజీబీవీ నుంచి ఓ.స్వాతి, శంభునిపేట జీహెచ్‌ఎస్ నుంచి డి.దినేశ్ ఎంపికయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులను డీఈఓ వాసంతి అభినందించారు.

చీకటిని చీల్చి వెలుగులు నింపి

ఉర్సుగుట్ట రంగలీల మైదానంలో నరకాసుర 'వధ'



కరీమాబాద్: వరంగల్ ఉర్సు గుట్ట రంగలీల మైదానంలో శనివారం రాత్రి నరకాసుర వధ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నరకాసుర వధ నిర్వహించడం ఆనవాయితీ. ఈక్రమంలో శనివారం రాత్రి 70 అడుగుల నరకాసురుడి ప్రతిమను బాణసంచాతో కాల్చివేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున ఎలాంటి సహాయసహకారాలు అందకపోవడంతో ఉత్సవ కమిటీ సభ్యులు.. దాతలు, ప్రజల సహకారంతో వేడుకలు నిర్వహించారు. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు, డీజే పాటలు, ఆటపాటలతో మిరుమిట్లు గొలిపే దీపాల వెలుగుల్లో వేడుకలు జరిగాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్‌తోపాటు పలువురు కార్పొరేటర్లు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



స్విచ్ నొక్కి నరకాసుర వధ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, కాలిపోతున్న నరకాసుర ప్రతిమ

ప్రధాన పార్టీల్లో రెబెల్స్!

ఆఖరి రోజున రంగంలోకి రెబల్స్.. ఎనిమిది నియోజకవర్గాల్లో దాఖలు





- బీజేపీ, కాంగ్రెస్ నుంచి బరిలోకి తిరుగుబాటు అభ్యర్థులు
- నామినేషన్ల ఉపసంహరణకు ససేమిరా అంటున్న నేతలు
- కోర్టు వివాదంలో పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి.. అక్కడినుంచే ఎక్కువగా నామినేషన్లు
- వర్ధన్నపేట హస్తం పార్టీలో అసంతృప్తి.. రెబల్‌గా మాజీ ఎంపీ రాజయ్య
- బుజ్జగింపులకు ప్రత్యేక బృందాలు.. నామినేషన్ల పరిశీలన తర్వాత క్లారిటీ..

జంగ్ తెలంగాణ

సాక్షిప్రతినిధి, వరంగల్:

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ప్రధాన పార్టీ అభ్యర్థులకు తిరుగుబాటు అభ్యర్థుల దడ పట్టుకుంది. టికెట్ ఆశించి భంగపడిన వారు కొందరు ఇండిపెండెంట్లుగా, మరికొందరు ఇతర పార్టీల్లో చేరి నామినేషన్లు దాఖలు చేశారు. మొదటి నుంచి పార్టీకి అండగా ఉంటున్న వారిని కాదని కొత్త వారికి అవకాశం ఇవ్వడంతో చాలామంది ఆశావహులు రెబల్‌గా బరిలోకి దిగారు. వీరితో ఏమేరకు ప్రభావం పడుతుందని అభ్యర్థులు లెక్కలు వేస్తున్నారు. అధికార బీఆర్‌ఎస్ పార్టీకి ఈ బెడద కొంత తక్కువగా ఉంది. అదేవిధంగా అక్కడక్కడ అభ్యర్థులకు మద్దతుగా కుటుంబసభ్యులు, అనుచరులు నామినేషన్లు వేశారు. ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలనుంచి అత్యధికంగా రెబల్స్‌గా పోటీలోకి దిగడం ఆ పార్టీలకు మింగుడుపడడం లేదు. ఈనెల 13న నామినేషన్ల పరిశీలన తర్వాత ఉపసంహరణలకు మరో రెండు రోజులు గడువు ఉండగా.. ఆలోగా బుజ్జగించి దారిలోకి తెచ్చుకునేందుకు ఆయా పార్టీలు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపే యోచనలో ఉన్నాయి.

ఓటు వివాదంలో పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి..

పాలకుర్తి నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసేందుకు ఎన్‌ఆర్‌ఐ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి నాలుగు నెలల కిందట రంగంలోకి దిగారు. పార్టీ అధిష్టానం కూడా ఆమెకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ప్రచారం కూడా చేసుకుంటున్న సమయంలో 'పౌరసత్వ' వివాదం తలెత్తింది. దీంతో ఆమె కోడలు మామిడాల యశస్వినిరెడ్డి పేరు సూచించడంతో అధిష్టానం టికెట్ ప్రకటించింది. ఇదే సమయంలో యశస్విని పేరును నాగర్‌కర్నూల్ పార్లమెంట్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా నుంచి తొలగించకపోవడాన్ని సవాల్ చేస్తూ.. నాగర్‌కర్నూల్‌కు చెందిన కె.దేవ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం వివాదాస్పదంగా మారింది. దీంతో నాగార్జున సాగర్‌కు చెందిన గంజి శ్వేతారెడ్డితో మరో నామినేషన్ వేయించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ రెబల్స్‌గా పీసీసీ నేత బండి సుధాకర్‌గౌడ్, జనగామ డీసీసీ మాజీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి నామినేషన్‌లు దాఖలు చేసి అభ్యర్థిత్వం కోసం డిమాండ్ చేస్తున్నారు.

వర్ధన్నపేట కాంగ్రెస్‌లో అసంతృప్తి... రెబల్‌గా మాజీ ఎంపీ రాజయ్య...

వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించిన పలువురికి అధిష్టానం మొండి'చెయ్యి' చూపిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం.. మాజీ పోలీస్ అధికారి కేఆర్ నాగరాజును అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న నమిండ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, విద్యాసంస్థల అధినేత డా.జన్ను పరంజ్యోతి, సుంచు రవి తదితరులు అసంతృప్తికి గురయ్యారు. ఇదేమిటని పార్టీలో తన వాయిస్‌ను వినిపించిన పరంజ్యోతిపై సస్పెన్షన్ వేటు వేయగా.. సుంచు రవి కాంగ్రెస్ వదిలి బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య పేరిట రెబల్‌గా నామినేషన్ దాఖలైంది. ఆయన పేరిట ఓ ప్రొఫెసర్ నామినేషన్ వేయడం ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్‌లో అసంతృప్తి బయటపడింది. అభ్యర్థిత్వం ఖరారయ్యే వరకు అందరినీ కలిసిన కేఆర్ నాగరాజు.. ప్రస్తుతం ఒంటెద్దుపోకడలకు పోతున్నారని కొందరు నాయకులు బాహాటంగానే మాట్లాడుతున్నారు. బీఆర్‌ఎస్ తర్వాత కాంగ్రెస్‌కు మంచి పట్టున్న నియోజకవర్గంలో తాము ఎన్నడూ లేని విధంగా నిరాదరణకు గురవుతున్నామని కేడర్ ఆందోళన చెందుతోంది.

స్క్రూటినీ తర్వాత బుజ్జగింపులు?

వరంగల్ తూర్పు, పశ్చిమ, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల నుంచి కూడా టికెట్ రాని ఆశావహులు ఇండిపెండెంట్, రెబల్స్‌గా నామినేషన్లు వేశారు.

- డోర్నకల్ కాంగ్రెస్ అభ్యర్థి జాటోతు రాంచంద్రునాయక్ కాగా, రెబల్ అభ్యర్థులుగా అక్కడ టికెట్ ఆశించిన మాలోతు నెహ్రూ నాయక్, భూపాల్‌నాయక్ తిరుగుబాటు అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు.
- పాలకుర్తి నుంచి శుక్రవారం నామినేషన్ వేసిన డీసీసీబీ మాజీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, అంతకుముందు వరంగల్ పశ్చిమ నుంచి కాంగ్రెస్ రెబల్‌గా, ఏఐఎఫ్‌బీ నుంచి కూడా నామినేషన్ వేశారు.
- వరంగల్ తూర్పు నుంచి బీఆర్‌ఎస్ రెబల్‌గా రాజనాల శ్రీహరి, కాంగ్రెస్, బీజేపీ టికెట్లు ఆశించిన అలీం, సిద్ధం నరేష్ కూడా నామినేషన్ వేశారు.
- మహబూబాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డా.మురళీనాయక్‌ను ప్రకటించగా.. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు నునావత్ రాధ, ఇదే పార్టీకి చెందిన గూడూరు సర్పంచ్ నునావత్ రమేశ్ రెబల్ అభ్యర్థులుగా బరిలో నిలిచారు. బీజేపీ నుంచి భూక్యా బాలూ రమేష్ రెబల్‌గా ఉన్నారు.
- నర్సంపేట బీజేపీ అభ్యర్థి కె.పుల్లారావు కాగా, అదే పార్టీ నుంచి గటిక అజయ్‌కుమార్ పోటీలో ఉన్నారు.
- పరకాల కాంగ్రెస్ టికెట్ రేవూరి ప్రకాష్‌రెడ్డికి ఇవ్వగా అక్కడ ఇన్‌చార్జ్‌గా ఉన్న ఇనుగాల వెంకట్రాంరెడ్డి వర్గానికి చెందిన ఆత్మకూరు నాయకుడు చిమ్మని దేవరాజు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు.
- ములుగు బీజేపీ టికెట్ అజ్మీరా ప్రహ్లాద్‌కు ఇవ్వడంతో అక్కడ టికెట్ ఆశించిన సీనియర్ నేత కృష్ణ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు.
- తిరుగుబాటు అభ్యర్థులతో జరిగే నష్టాన్ని ముందుగానే నివారించేందుకు పలుచోట్ల మళ్లీ సముదాయింపులు మొదలయ్యాయి. నామినేషన్ల పరిశీలన పూర్తయిన తర్వాత నయానో భయానో రెబల్స్‌ను పోటీ నుంచి తప్పించేలా సంప్రదింపులు జరిపేందుకు సీనియర్లతో ప్రత్యేక బృందాలను సిద్ధం చేస్తున్నారు.

కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేయండి

వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య



ఏనుమాముల మార్కెట్‌లో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లపై సూచనలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్: ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. ఆర్‌ఓలు షేక్ రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఏనుమాముల మార్కెట్ యార్డులోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ అనంతరం నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు భద్రపర్చడానికి స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ హాళ్లు పక్కపక్కనే ఉండేలా చూడాలన్నారు. ప్రతీ కౌంటింగ్ హాల్‌లో 14 టేబుళ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమష్టిగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కౌంటింగ్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను ఆర్‌ఓలు సమీక్షించుకోవాలని పేర్కొన్నారు. సిబ్బంది, ఏజెంట్లు, ప్రవేశం, బయటకు వెళ్లే దారులు వేర్వేరుగా బారికేడ్లతో ఉండాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత అత్యంత కట్టుదిట్టంగా ఉండాలని, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల సామగ్రి గది, ఈవీఎం కమిషన్ హాల్, కమ్యూనికేషన్ గది, అబ్జర్వర్ల గది, మీడియా సెంటర్ ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో డీసీపీ రవీందర్, ఆర్డీఓ వాసుచంద్ర, అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

శిక్షణతో భాషపై పట్టు

హన్మకొండ: శిక్షణతో భాషపై మరింత పట్టు వస్తుందని ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనర్ రామేశ్వర్‌గౌడ్ అన్నారు. ఎన్‌సీఆర్టీ సహకారంతో 'విన్ టు కెన్' ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఆన్‌లైన్‌లో 40 రోజుల ఉచిత శిక్షణ ఇచ్చారు. కాగా.. వీరికి శనివారం హనుమకొండలోని తారా గార్డెన్‌లో ఉపాధ్యాయులకు ఒక రోజు ఫిజికల్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇందులో రామేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా బోధించాలన్నారు. విద్యార్థులను ఇంగ్లిష్‌లో ప్రావీణ్యులుగా తయారు చేయాలన్నారు. శిక్షణలో 500 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ట్రైనర్ రామేశ్వర్‌ను సన్మానించారు.

వీవీ ప్యాట్లపై అవగాహన ఉండాలి

కలెక్టర్ సిక్తా పట్నాయక్

హన్మకొండ అర్బన్: పోలింగ్ సందర్భంగా ఈవీఎంలతోపాటు వీవీ ప్యాట్లు పని చేసే విధానంపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అధికారులకు వీవీ ప్యాట్లు, ఈవీఎంలు పనిచేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ట్రెయినీ కలెక్టర్ శ్రద్ధా శుక్ల, ఇతర అధికారులున్నారు.

మీడియా సెంటర్ సందర్శన

కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల మీడియా సెంటర్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం సందర్శించారు. మీడియా సెంటర్ ద్వారా సమాచారం వేగంగా ఎప్పటికప్పుడు అందించాలన్నారు. పెయిడ్ న్యూస్ పరిశీలించాలని ఆదేశించారు. సమాచార శాఖ ఏడీ లక్ష్మణ్‌కుమార్, ఎంసీఎంసీ సభ్యులు భూపాల్, దాసరి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్నికల అబ్జర్వర్‌ను కలిసిన కలెక్టర్

కాజీపేట అర్బన్: నగరానికి వచ్చిన అసెంబ్లీ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డాక్టర్ హెచ్‌ఎస్ గోపాలకృష్ణను శనివారం కలెక్టర్ సిక్తాపట్నాయక్ నిట్‌లోని అబ్దుల్ కలాం గెస్ట్‌హౌజ్‌లో మార్యదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈసందర్భంగా జనరల్ అబ్జర్వర్ ఎన్నికల నిర్వహణపై చేపడుతున్న ఏర్పాట్లపై ఆరా తీశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ పాల్గొన్నారు.



మీడియా సెంటర్‌లో కలెక్టర్, ఇతర అధికారులు

విధులకు మినహాయింపు ఇవ్వాలని వినతి

విద్యారణ్యపురి: జిల్లాలో పలు కేటగిరీల ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని పీఆర్టీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మంద తిరుపతిరెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ ఫలిత శ్రీహరి శనివారం కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల విధులకు గర్భిణులుగా ఉన్న ఉపాధ్యాయులకు, 70 శాతానికిపైగా అంగవైకల్యం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

నేడు దివ్వెల పండుగ

- లక్ష్మీ పూజలు, నోములు ప్రత్యేకం
- కిక్కిరిసిన రహదారులు



హన్మకొండ కల్చరల్: దీపావళి పండుగను ఆదివారం జరుపుకునేందుకు నగర ప్రజలు సిద్ధమయ్యారు. లక్ష్మీదేవికి నీరాజనాలు పలుకుతూ సంప్రదాయం ప్రకారం.. దీపాలు వెలిగిస్తారు. పురాతన శివాలయాల్లో దీపదానం చేయడం, దీపాలు వెలిగిస్తారు.

లక్ష్మీ పూజలు ప్రత్యేకం

ఐశ్వర్యాలు ప్రసాదించే మహాలక్ష్మీదేవికి వ్యాపారులు దీపావళి రోజున ప్రత్యేక పూజలు చేస్తారు. వ్యాపారులు సాయంత్రం వేళ లక్ష్మీపూజలు నిర్వహించిన అనంతరం బాణసంచా కాలుస్తారు. కేదారేశ్వర వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నోముతారు.

కిక్కిరిసిన రహదారులు

దీపావళి నోముకు సంబంధించిన కొనుగోళ్లతో నగరంలోని ప్రధాన రహదారులు కిక్కిరిశాయి. హయగ్రీవాచారి గ్రౌండ్, వరంగల్ చౌరస్తా, బట్టల బజార్‌లో బాణసంచా దుకాణాలు కిటకిటలాడాయి.

ఓటర్లు @ 5,08,124

- అదనపు జాబితాతో పెరిగినవి 13,945
- జిల్లాలో మహిళా ఓటర్లే అధికం



హన్మకొండ అర్బన్: అదనపు జాబితా ఓటర్లతో కలిపి జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లోని మొత్తం ఓటర్ల సంఖ్యను అధికారులు శనివారం వెల్లడించారు. మొత్తం ఓటర్లు 5,08,124 ఉండగా.. వీరిలో పురుషులు 2,49,946. మహిళా ఓటర్లు 2,58,163 కాగా.. ఇతరులు 15 మంది.

పెరిగిన ఓటర్లు 13,945

అదనపు జాబితాతో జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో మొత్తం 13,945 మంది ఓటర్లు పెరిగారు. అక్టోబర్ 4న ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ప్రకారం మొత్తం 4,94,179 మంది ఓటర్లు ఉండగా.. ప్రస్తుతం వారి సంఖ్య 5,08,124కు చేరింది. పురుషుల్లో 6,356 ఓటర్లు పెరగ్గా మహిళల్లో 7,583 మంది ఓటర్లు పెరిగారు.

- పరకాల నియోజకవర్గంలో మొత్తం 4,382 మంది ఓటర్లు పెరిగారు.
- వరంగల్ పశ్చిమలో 9,563 మంది పెరిగారు.
- జిల్లాలో పురుష ఓటర్ల కన్నా.. మహిళా ఓటర్లు 8,217 మంది అధికంగా ఉన్నారు.
- రెండు నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లదే అధిపత్యం.
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో థర్డ్ జెండర్ కేటగిరీలో ముగ్గురు ఓటర్లు పెరిగారు.
- ప్రస్తుతం విడుదల చేసిన ఓటర్ల జాబితా ఫైనల్. జాబితాలో పేర్లున్న ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవచ్చు.

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
పరకాల	1,08,280	1,13,154	2	2,21,436
వరంగల్ పశ్చిమ	1,41,666	1,45,009	13	2,86,688
మొత్తం	2,49,946	2,58,163	15	5,08,124

దీపావళి పర్వదిన శుభాకాంక్షలు....

ఆత్మీయ.. చంద్రమోహనుడు!

ఉమ్మడి జిల్లాతో సీనియర్ నటుడు చంద్రమోహన్‌కు విడదీయలేని అనుబంధం

- 1993లో వరంగల్‌లో ప్రదర్శించిన నాటికలో ప్రధాన పాత్ర
- ఆయన మరణం కళారంగానికి తీరని లోటు..
- చంద్రమోహన్‌ది అందరితో కలిసిపోయే వ్యక్తిత్వమంటున్న కళాకారులు



మేనమామ చంద్రమోహన్‌తో బాలగంగాధర్‌తిలక్ (ఫైల్)



చంద్రమోహన్‌తో కలిసి భోజనం చేస్తున్న మైక్రో ఆర్టిస్ట్ అజయ్‌కుమార్ (ఫైల్)

హన్మకొండ కల్చరల్: కొంతకాలంగా గుండె సమస్యతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ నటుడు చంద్రమోహన్ శనివారం కన్నుమూశారు. అందరికీ ఆత్మీయుడైన చంద్రమోహన్‌కు ఉమ్మడి వరంగల్ జిల్లాతో విడదీయలేని అనుబంధం ఉంది. రంగస్థల కళాకారుడు, డిప్యూటీ డీఈఓ బూర విద్యాసాగర్‌గౌడ్ అధ్యక్షతన 1993లో వరంగల్ నటరాజ ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి చంద్రమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఓ నాటిక ప్రదర్శనలో ప్రధాన పాత్ర పోషించారు. ఆయనతో పాటు నటులు రాళ్లపల్లి, పీజేశర్మ, సాయికుమార్, నటి కిన్నెర, వందేమాతరం శ్రీనివాస్ నటించారు. ఈ మేరకు రంగస్థల కళాకారుడు బూర విద్యాసాగర్ గౌడ్, మైక్రోఆర్టిస్ట్ మట్టెవాడ అజయ్‌కుమార్, ఓరుగల్లు శారదానాట్యమండలి నిర్వాహకుడు జీఎస్ శర్మ, పద్య నాటక కళాకారుడు జూలూరు నాగరాజు, ఫ్రెండ్స్ కల్చరల్ సొసైటీ నిర్వాహకుడు బిటవరం శ్రీధరస్వామి, జేబీ కల్చరల్ సొసైటీ జడల శివ తదితరులు చంద్రమోహన్ మృతి పట్ల సంతాపం తెలిపారు. కాగా, ఏ పాత్రనైనా అవలీలగా పోషించగల నటుడు చంద్రమోహన్ అడుగు ఎత్తుంటే సినీ ఇండస్ట్రీని ఏలే వారని మహానటుడు ఎన్టీఆర్‌తో పాటు పలువురు సీనియర్ నటులు ప్రశంసించారని, చంద్రమోహన్‌కు నాటకాలంటే ప్రాణమని వరంగల్‌కు చెందిన కళాకారులు గుర్తు చేసుకున్నారు.

మా మామయ్యకు బంధుప్రీతి ఎక్కువ..

చంద్రమోహన్ నాకు మేనమామ. అతనికి ఎనిమిది మంది అక్కాచెల్లెళ్లు. మా అమ్మ నాలుగో అక్క. 1985 ఫిబ్రవరిలో వరంగల్‌లో జరిగిన నా వివాహానికి హాజరయ్యారు. తనతో పాటు సెలబ్రేటీలను కూడా తీసుకొచ్చారు. మా మామయ్య వల్లే మాకు సెలబ్రేటీ స్టేటస్ కలిగింది. ఆయనకు బంధుప్రీతి ఎక్కువ. అందరితో ఆప్యాయంగా మాట్లాడేవారు. మూడు నెలల క్రితం మామయ్య ఇంటికి వెళ్లి చూసి వచ్చా. మామయ్య మృతి మా కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది.

– కొడిమెల బాలగంగాధర్ తిలక్, రామన్నపేట, వరంగల్, రిటైర్డ్ ఆర్ట్ మాస్టర్ హసన్‌పర్తి ఏపీ రెసిడెన్సియల్ గర్ల్స్ కాలేజ్

సూక్ష్మశిల్పాలు చూసి అభినందించారు



నటరాజ ఆర్ట్స్ థియేటర్ సంస్థలో నేను ఒక సభ్యుడిని. 1993లో సంస్థ ఆధ్వర్యంలో జరిగిన నాటక ప్రదర్శనలో చంద్రమోహన్ నటించారు. ఈ సందర్భంగా నేను చేసిన సూక్ష్మశిల్పాలను చూపించాను. వాటిని చూసి ఆశ్చర్యపోయి నన్ను అభినందించారు. చంద్రమోహన్‌తో కలిసి భోజనం చేశా. అందరితో కలిసిపోయే మంచి వ్యక్తిత్వం ఉన్న నటుడు, సింపుల్‌గా ఉంటారు. చంద్రమోహన్ మృతి సినీరంగానికి తీరని లోటు.

– మట్టెవాడ అజయ్‌కుమార్, మైక్రో ఆర్టిస్ట్, వరంగల్

సందేశం కొట్టు.. వివరాలు పట్టు

కాజీపేట : ఓటరు జాబితాలో మీ పేరు ఉందా.. లేదా? ఉంటే ఏ పోలింగ్ బూత్‌లో ఉందో వివరాలు తెలుసుకోవాలనే ఆసక్తి ఉందా.. ఇంకెందుకు ఆలస్యం. వెంటనే తెలుసుకోండి. మీ సెల్‌ఫోన్ నుంచి ఒక ఎస్ఎంఎస్ (మెసేజ్) పంపితే మీ పోలింగ్ కేంద్రం వివరాలు వస్తాయి. ఓటర్లకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. ఓటరు తన సెల్‌ఫోన్ నుంచి 92251-66166, 92251-51969 నంబర్లకు టీఎస్ ఓటరు ఐడీ నంబర్ పంపితే మీ పేరు, పోలింగ్ కేంద్రం, చిరునామా సమాచారం వస్తుంది. టీఎస్ స్పేస్ వీవోటీఈ స్పేస్ ఓటరు ఐడీ నంబర్ పంపిస్తే వివరాలు వస్తాయి.

టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

అక్రమ మద్యం పట్టివేత | కట్య్మార్‌లో రూ.82 వేలు, కోలుకొండలో రూ.9 వేల విలువైన సరుకు స్వాధీనం



బచ్చన్నపేట: పట్టుబడిన మద్యాన్ని చూపుతున్న పోలీసులు

బచ్చన్నపేట : మండలంలోని కట్య్మార్ గ్రామంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు అక్రమ మద్యం పట్టుకున్నారు. ఎస్సై కంకల సతీష్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎం.వెంకటయ్య తన వ్యవసాయ బావి వద్ద అక్రమ మద్యాన్ని నిల్వ చేశాడు. దీనిపై సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం బావి వద్దకు వెళ్లి రూ.82 వేల విలువైన మద్యం సీజ్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, సీఐ బాబులాల్, ఎస్సై వంశీకృష్ణ, కానిస్టేబుళ్లు రాజేందర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

కోలుకొండలో ..

దేవరుప్పుల : మండలంలోని కోలుకొండ గ్రామంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం రాత్రి బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 9,660 విలువైన మద్యం సీజ్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రమేష్ తెలిపారు. అనంతరం బెల్ట్ షాపు నిర్వాహకులు కన్న ప్రశాంత్, కోతి లలిత, ఎండీ ఖదీర్ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే నరేందర్‌పై మరో కేసు

రామన్నపేట : ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న ఆయా పార్టీల అభ్యర్థులపై ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన క్రమంలో బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థి రాజనాల శ్రీహరితో పాటు తూర్పు ఎమ్మెల్యే నరేందర్‌పై కోడ్ ఉల్లంఘన కేసులు నమోదు చేశారు. శుక్రవారం వేలాదిమందితో రెండో సారి నామినేషన్ వేసేందుకు ఎమ్మెల్యే నరేందర్ శివనగర్ నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నిర్వహణకు 300 మందికి మాత్రమే పోలీసులు అనుమతి ఇచ్చారు. అయితే ఈ సంఖ్య 5 వేలకు పైగా ఉండడంతో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మట్టెవాడ సీఐ వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■KUDA, GWMC అప్రూవ్డ్ రెసిడెన్షియల్ ప్లాటు చింతగట్టు క్యాంప్ వద్ద తక్కువ ధరలలో అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: శ్రీనివాస్- 8978638094 [W-189199]

■నక్కలపల్లి ప్రధాన రహదారి పెట్రోల్ పంపు దగ్గర 4వ బిట్ 220 గజాలు కుడా లే అవుట్ ప్లాట్ అమ్మబడును. నో బ్రోకర్. సెల్ : 9951194896, 7013257401. [M-10298]

■మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు 121గ॥ ప్లాట్లు రూ॥ 2 లక్షలు యాదాద్రి గుడికి దగ్గర ఆలేరు *EMI* Ph: 8008091512 [H-793520]

HOUSE FOR SALE

■వరంగల్, మట్టెవాడలోని రేకులపల్లి వాడలో తూర్పు ముఖముతో గల పాత ఇల్లు 113 Sq. yards పక్కా రిజిస్ట్రేషన్ గలది అమ్మకమునకు కలదు. సంప్ర॥ 8331888842. [W-1220950]

SERVICES

■హౌసింగ్, బిజినెస్, పర్సనల్, మార్టిగేజ్ & ఉద్యోగస్తులందరికి పర్సనల్ రుణాలు ఏ బ్యాంకులలో అయినా ఇప్పించబడును & I.T Returns, G.S.T. License చేయబడును. పద్మావతి ఫైనాన్స్ - WGL. 9618767116. [W-1220922]

■హౌస్, ఫ్లాట్, వ్యవసాయ భూములు మార్టిగేజ్ చేసుకొని వారంలో అమౌంట్ ఇప్పించబడును. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ వారికి ఆర్థిక సహాయం చేయబడును. సెల్: 7659010270, హన్మకొండ [WA-7244]

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

■మీయొక్క సెప్టిక్ ట్యాంక్స్ నిండినవా? నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా మీ సెప్టిక్ ట్యాంక్స్ క్లీన్ చేయబడును. సంప్ర॥ డి.యస్. రావు, సెల్: 9849145043. [W-1200951]

బ్యూటిషియన్ కోర్స్

■హేర్ & బ్యూటీ Men/ Women అకాడమీ *Limited seats Hurryup *30% Discount on 1st Batch * More Details. Cell: 9390037203, 0870-7968988. [W-1229372]

OLD AGE HOME

■హరే కృష్ణ హోంకేర్, వంట/ఇంటి పనిచేయుటకు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను 24 గం॥లు చూసుకొనుటకు మీ ఇంటికే కేర్‌టేకర్స్‌ను పంపబడును, హైదరాబాద్. Ph: 9640358899/9640158899 [H-793651]

WANTED

■Jobs For Females Exp/No Exp. with fluency in English Hindi Telugu. Proven Computer Skills. Executive Assistant/ Web Designer/Digital Marketer/ Telecallers. Call. RK. 6300071947. [W-1220867]

■సేల్స్ రిప్రజెంటేటివ్స్ కావలెను: శ్రీకృష్ణ చపాతి మేకింగ్ సర్వీస్ నందు పనిచేయుటకై కావలెను. నెలకి 4000/– జీతం, అదనంగా ఒక చపాతి ఆర్డర్‌పై కమీషన్ ఇవ్వడం జరుగుతుంది. 9000967965 [W-189198]

■యువరాజ్ కిరాణంలో పని చేయుటకు కిరాణంలో 3 సం॥ చేసిన అనుభవం గల యువతీ, యువకుడు కా॥. ఆకర్షణీయమైన జీతం. వరంగల్ లోకల్ వారికి మాత్రమే. సంప్ర: అండర్‌బ్రిడ్జి దగ్గర, వరంగల్. 9490133696 [W-1220936]

■విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

■ప్రముఖ హౌస్ కీపింగ్ సంస్థలో పనిచేయుటకు అనుభవం గల ఫీల్డ్ ఆఫీసర్స్, సూపర్‌వైజర్స్, లోడర్స్, హెల్పర్స్, హౌస్ కీపింగ్ బాయ్స్/ లేడీస్ కావలెను. క్వాలిఫికేషన్ కాదు. Sly: 13K-25K. At హనుమకొండ. Ph: 9989806121 [HA-12535]

■త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం. జీతం: 18K. Ph: 9848571888/ 9640400073. [H-189349]

WANTED TEACHERS

■Wanted Junior Lecturers (Phy/Che), Field Executive Officer (12 Months. Attractive Salary), Warden (Female). Cont: Suvidyaa Junior College, Nakkalagutta, Hanamkonda. Cell: 8885599155, 166 [W-1229483]

■Wanted Teachers, upto 7th Maths, English and Pre-primary Teachers, Cont. 8790720106, 8688691056. [W-1200954]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/-రూ॥ అదనపు లైను 60/- రూ॥ మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ : 9010144453
వరంగల్ : 9705748198
నర్సంపేట : 9010144453
జనగామ : 9951602871
మహబూబాబాద్ : 9010144453
పరకాల : 9010299096
జయశంకర్ భూపాలపల్లి : 9705748198

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డా॥ ఎ.నరేష్ ఆర్థరైటిస్ & రుమటిజమ్ సెంటర్ 9492831111, 9492841111

Happy Diwali — BS SMART SALON A/C, M.G. Road, Warangal. Prop: K.Rajendar, Famous Hair Stylist, 08707968970

దీపావళి శుభాకాంక్షలు — SIRI ASSOCIATES Financial Services, WARANGAL. Cell: 96661 42226

Softpath System, LLC and Exceed Management Pvt. Ltd., WALK-IN-INTERVIEWS Every Monday to Friday (5 PM - 8 PM IST) WE ARE Hiring! 100 Openings. Join Our Team. QUALIFICATIONS: Post Graduates / Graduates; Minimum 3 Years of Experience in any field; Excellent communication skills. PERKS/BENEFITS: Salary - Best in the Industry; Health Benefits; Incentives; If interested, send your resume to warangal@softpath.net. Contact: +91 93469 89743. Walk-in @ 1st Floor, Chaitanya (Deemed to be University), Jagruthi Colony, Kishanpura, Hanumakonda - 506001, Telangana.

విశ్వాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ & డయాలసిస్ సెంటర్, సెల్: 9849779692. 80 పడకల హాస్పిటల్, 24 గం॥ డయాలసిస్ సౌకర్యం, ఆపరేషన్ థియేటర్, ICU / AMC/ Ventilators, ల్యాబ్/ ఎక్స్‌రే/ అల్ట్రా సౌండ్/ 2D Echo, EEG/ NCS

నాగార్జున హోండా దీపావళి ధమాకా ఆఫర్ ₹3,999/- — Nagarjuna Honda, # Opp. I.B College, SVP Road, Warangal. 9704377444. Cell: 70953 77444 /70954 77444

దేవిక మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ & డయాగ్నోస్టిక్స్, Ph: 0870-3500592, 8688326487, 24/7 Emergency Services

JAYASRI Diagnostics — జయశ్రీ డయాగ్నోస్టిక్స్, M.G.రోడ్, వరంగల్. FREE Home Sample Collection : 24 Hours Service. Cell: 9908695415, 7075111227

దీపావళి శుభాకాంక్షలు — అల్లెం అప్పయ్య గారు, డిఎం అండ్ హెచ్ ఓ ములుగు జిల్లా

KANISHKA DEGREE & PG COLLEGE FOR WOMEN (Affiliated to Kakatiya University, Warangal), NEAR BUS STOP, BHEEMARAM, HANUMAKONDA. Tel: 8186989990, 9063498666. Kanishkawc512@gmail.com

Happy Diwali & Children's Day — WESLEY PUBLIC SCHOOL, Vishnupuri, Kazipet, HANAMKONDA. Cell: 9849944406. 100% RESULTS IN SSC-2023. Admissions are in Progress

రెడ్డి చికెన్ సెంటర్, Cell: 9989299661

సహృదయ వృద్ధ ఆశ్రమం A/c & Non A/c, హైదరాబాద్ - వరంగల్. 9701046223

అనిక బజాజ్ వారి దీపావళి శుభాకాంక్షలు... 2000/- 10,000/- — అనిక బజాజ్, ములుగు రోడ్, వరంగల్. 9885522766, 9885954888, 9885953888



వంచకుడై ధనము సంపాదించిన వానికంటె, యథార్థముగా ప్రవర్తించు దరిద్రుడు వాసి.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు ఆశ్వయుజ మాసం, **తిథి:** బ.చతుర్దశి ప.1.47 వరకు, తదుపరి అమావాస్య, **నక్షత్రం:** స్వాతి రా.3.01 వరకు, తదుపరి విశాఖ, **వర్జ్యం:** ఉ.7.35 నుండి 9.16 వరకు, **దుర్ముహూర్తం:** సా.3.52 నుండి 4.35 వరకు, **అమృతఘడియలు:** సా.5.43 నుండి 6.54 వరకు, నరకచతుర్దశి, దీపావళి పండగ.

సూర్యోదయం : 6.06
సూర్యాస్తమయం : 5.22
రాహుకాలం : సా.4.30 నుండి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుండి 1.30 వరకు

సచిన్ పైలట్ (కాంగ్రెస్ లీడర్)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

రాజస్థాన్‌లో గత 25 ఏళ్లలో వరుసగా రెండోసారి బీజేపీ గెలవకపోబట్టి సరిపోయింది. లేకుంటే పాతికేళ్ల పాటు అశోక్ గెహ్లోత్ కాంగ్రెస్ సీఎంగా ఉండిపోయేవారు. ఇప్పుడీ ఎన్నికలను కూడా కలుపుకొంటే ఈ 72 ఏళ్ల వయసులో సీఎంగా ఆయన తన 26వ ఏట లోకి ప్రవేశిస్తూ ఉండేవారు!

ఇరవై ఏళ్లకు మించి పార్టీ అధ్యక్షురాలిగా కొనసాగడానికి సోనియాజీ అయినా కాస్త మొహమాట పడ్డారు కానీ, 25 ఏళ్లుగా – పదవిలో ఉన్నా, లేకున్నా – సీఎం సీటును అంటిపెట్టుకునే ఉన్న గెహ్లోత్‌కి చిన్న ఫీలింగ్ కూడా ఏమీ ఉన్నట్లు లేదు! 'మళ్లీ నేనే సీఎం' అంటున్నారు.

అసలు మొట్టమొదట తన 47 ఏళ్ల లేబ్రాయంలో తనెలా సీఎం అయిందీ ప్రతి ఐదేళ్లకొకసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ చెబుతుంటారు గెహ్లోత్. సోనియాజీ పార్టీ అధ్యక్షురాలు అవగానే తీసుకున్న తొలి నిర్ణయం తనను సీఎం చేయడమేనట!

"అప్పుడసలు నేను సీఎం క్యాండిడేట్‌ని కూడా కాదు. అయినప్పటికీ సోనియాజీ



పట్టుబట్టి, 'నేను చేయలేను మేడమ్' అంటున్నా వినకుండా నన్ను మందలించి మరీ సీఎంని చేశారు.." అని చెప్పుకోవటాన్ని ఆయన ఎంత గానో ఇష్టపడతారు.

ఇప్పుడు కొత్తగా మరొకటి మొదలు పెట్టారు. సీఎం సీటును వదిలేద్దామని తను ఎంత అనుకున్నా, సీఎం సీటు తనను ఎంతకూ వదలడం లేదట. ఇకముందు కూడా వదలదట! "అందుకే రాజస్థాన్‌లో వరుసగా రెండోసారి కాంగ్రెస్‌ను గెలిపించి ఆ చరిత్రాత్మక విజయాన్ని సోనియాజీకి గిఫ్ట్‌గా ఇస్తాను.." అని గెహ్లోత్ అంటున్నారు! ఆయనొక్కరే గెలిపిస్తారా రాజస్థాన్‌లో కాంగ్రెస్‌ని వరుసగా రెండోసారి? గెలిపించ డానికి పార్టీలో ఇంకెవరూ లేరా?!

నేనంటే పడని వాళ్లకు టికెట్ ఇచ్చి, నా వెంట ఉండే వాళ్లను పార్టీ వదిలి వెళ్లేలా చేసి.. "సచిన్‌కి, నాకు మధ్య విభేదాల్లేవ్.." అని చెప్పుకుంటున్నారు గెహ్లోత్!

విభేదాలు లేకుంటే... "నేను ఇవ్వొద్దని చెప్పినా శాంతి ధరీవాల్‌కి టికెట్ ఎందుకు ఇచ్చినట్లు? విభేదాలు లేకుంటే.. జ్యోతీ ఖండేల్‌వాల్‌కు, పండిట్ సురేష్ మిశ్రాకు ఎందుకు టికెట్ ఇవ్వనట్లు?

టికెట్ ఇవ్వలేదని జ్యోతి, మిశ్రా ఇద్దరూ బీజేపీలోకి వెళ్లిపోయారు. ముందు మిశ్రా వెళ్లిపోయారు. తర్వాత జ్యోతి వెళ్లిపోయారు. వెళ్లిపోయే ముందు మిశ్రాజీ నాతో అన్న మాట చాలా పదునుగా ఉంది.

"ఏం చెయ్యమంటారు సచిన్‌జీ? పార్టీలో మీ మాటకే విలువ లేనప్పుడు నాకు వేరే దారి ఏముంటుంది చెప్పండి?" అన్నారాయన!

అదే మాటను జ్యోతి వేరేలా అన్నారు. "పార్టీ కోసం ఎవరు ఎంత చేస్తున్నారన్నది కాంగ్రెస్‌కి లెక్క కాదు. పార్టీలో ఎవరు, ఏ లీడర్ వైపు ఉన్నారన్నది ముఖ్యం. ఆ లీడరంటే పైవారికి పడకపోతే ఇక ఆ లీడర్ వైపు ఉన్నవారికి పార్టీలో చిన్న పని కూడా దొరకదు..." అని ఆమె ఆవేదన చెందారు.


"కలిసి పని చేస్తున్నాం..." అని చెబుతూనే, గెహ్లోత్ తను చేసేది తను చేసుకుపోతున్నారు. సీఎం కుర్చీని పట్టుకుని వేళ్లాడుతూనే, కుర్చీనే తనను సీఎం అనే తాడుతో గట్టిగా కట్టేసుకుంది అని చెబుతున్నారు!

ఈ ఉదయం కొంతమంది అభ్యర్థులు నన్ను కలిసేందుకు వచ్చారు. "దీపావళి శుభాకాంక్షలు సచిన్‌జీ..." అంటూ.. "నిజమైన దీపావళి మీరు వేరే పార్టీ పెట్టినప్పుడే సచిన్‌జీ..." అన్నారు! నన్నెంతగానో అభిమానించే నా అనుచరులు వాళ్లంతా.

"ఖర్గేజీ కాదు, గెహ్లోత్ కాదు... మీరే మా నాయకుడు సచిన్‌జీ..." అని కూడా వారు అన్నారు!! వారికి నాపై అంత అభిమానం ఉన్నప్పుడు... నాలో కొంచెమైనా ఆత్మాభిమానం లేకపోతుందా?

నవ్వాను. ఆలింగనం చేసుకున్నాను. "దీపావళి శుభాకాంక్షలు ఆత్మీయులారా..." అని చెప్పాను.

పల్లవి... కాంగ్రెస్, చరణం... చంద్రబాబు!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



తెలంగాణా కాంగ్రెస్ పార్టీ స్వరం మారుతున్నది. గాత్రంలో కొత్త గమకాలు పుట్టుకొస్తున్నాయి. లక్ష్యసిద్ధి కోసం బొంత పురుగునైనా ముద్దాడాలనేది కేసీఆర్ నుడివిన సూక్తి. దాన్ని మరింత ముందుకు తీసుకొనిపోతూ భస్మాసురుడి కౌగిట్లో చేరడానికి సిద్ధపడింది... గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కూటమి కట్టి తెలుగుదేశం పార్టీ పోటీ చేసింది. కనాకష్టంగా 3 శాతం ఓట్లు సంపాదించింది. ఆ మూడు శాతం ముచ్చట కోసం కాంగ్రెస్ పార్టీ తన తెలంగాణ రిమోట్ కంట్రోల్‌ను చంద్రబాబు చేతిలో పెట్టినట్టు కనిపిస్తున్నది.

కాంగ్రెస్ గెలుపు కోసం తెలుగుదేశం పోటీ నుంచి తప్పుకున్నది. ఈ సంగతి స్వయంగా చంద్రబాబే తనకు చెప్పినట్టు అప్పటి తెలంగాణా యూనిట్ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ స్పష్టంగా చెప్పారు. పైకి కనిపించే దృశ్యం ఇది. దీపం ముందు శలభంలా కాంగ్రెస్ కోసం తెలుగుదేశం ఒక సారో పాత్రలో కనిపిస్తున్నది. కానీ సారం మాత్రం అది కాదు. పోచమ్మ గుడి ముందు కట్టేసిన బలి పొట్టేలు కాంగ్రెస్ పార్టీయే! లేని విశ్వసనీయతను చంద్రబాబుకు కట్టబెట్టడం కోసం, ఆయనకు తెలంగాణలో 'హోమ్లీ ఫీలింగ్'ను కలుగజేయడం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నది. ఇందుకోసం తనను తాను హననం చేసుకోవడానికి కూడా అది వెనుకాడటం లేదు.

తెలంగాణ ఎన్నికల సందర్భాన్ని పురస్కరించుకొని 'ఇండియా టుడే' జాతీయ న్యూస్ ఛానల్ వాళ్లు హైదరాబాద్‌లో ఒక రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా ఇతర పార్టీల నాయకులతోపాటు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన రెండు వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేశారు. వీటిపై తెలంగాణాలో విస్తృతంగా చర్చ జరుగుతున్నది. '1995లో చంద్రబాబు ప్రారంభించిన ఐటీ, ఫార్మా, ఔటర్ రింగ్ రోడ్, మెడికల్ హబ్ వంటి కార్యక్రమాలను కాంగ్రెస్ కొనసాగించింద'ని ఆయన చెప్పారు. ఇదొక చర్చనీయాంశం.

భూ సమీకరణ (ల్యాండ్ పూలింగ్) పద్ధతులతో రాచకొండ ప్రాంతంలో ఒక కొత్త నగరాన్ని 50 వేల ఎకరాల్లో నిర్మించడం రెండో వివాదాస్పద వ్యాఖ్య. చంద్రబాబు విఫల ప్రయోగం అమరావతిని ఈ సమీకరణ గుర్తుకు తెస్తున్నది. ఏదో యథాలాపంగా రేవంత్ రెడ్డి నోటి వెంట ఈ మాటలు వచ్చి ఉంటాయనుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే రేవంత్ రెడ్డి వైపు నుంచి ఆ తర్వాత ఎటువంటి వివరణ రాలేదు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులెవరూ ఖండించలేదు. ఒక్క రేవంత్ రెడ్డికి మాత్రమే రెండు చోట్ల, అందులో ఒకటి ముఖ్యమంత్రి స్థానంలో పోటీ చేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి కూడా రేవంత్ వ్యాఖ్యల్లో అభ్యంతరాలు కనిపించలేదు.

ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ రంగానికి పాదు చేసిందెవరు? ఎనభయ్యో దశకం నాటి నుంచే తెలుగునాట సమాచార రంగంలో యెల్లో మీడియా గుత్తాధిపత్యాన్ని సంపాదించింది. అప్పటి నుంచి యెల్లో మీడియాకు తాను వలచింది రంభ, తాను మునిగింది గంగ! తెలుగు ప్రజలందరూ ఇటువంటి అభిప్రాయాలనే కలిగివుండి తీరాలి. వేరే మార్గం లేదు! ఆ దశలో చంద్రబాబు అనే కొయ్యగుర్రాన్ని సృష్టించి పరుగులరాణి పంచకల్యాణిగా లోకానికి పరిచయం చేశారు. 'ఐటీ రంగ సృష్టికర్త అతనే' అని డప్పు వేయించారు. ఈ డప్పుల మోత ఎంత ఉన్మాద స్థాయికి చేరిందంటే – చివరికి చంద్రబాబే అవన్నీ నమ్మి, తనను తాను ఐన్‌స్టీన్‌కు అన్నయ్యగా, న్యూటన్‌కు పాఠం చెప్పిన గురువుగా భ్రమపడేంతగా! రెండు దశాబ్దాలు దాటినా ఇప్పటికీ సెల్‌ఫోన్, కంప్యూటర్ వగైరా వగైరాలను తానే కనిపెట్టాననే అపస్మారక మాటల నుంచి ఆయన బయటపడలేక పోవడానికి యెల్లో మీడియా డప్పుల మోతే కారణం.

వాస్తవానికి హైదరాబాద్‌లో ఐటీ రంగానికి ఆద్యులెవరు? భవిష్యత్తులో ఐటీ రంగం పోషించబోయే పాత్రను అర్థం చేసుకున్న దార్శనికుడు... నాటి ప్రధాని పీవీ నరసింహారావు. 'సాఫ్ట్‌వేర్ పార్క్స్ ఆఫ్ ఇండియా' పేరుతో ఐదారు నగరాల్లో ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. సహజంగానే ఆయనకు హైదరాబాద్‌పై ఉండే మక్కువతో మొదటి పార్క్‌ను హైదరాబాద్‌కు కేటాయించారు. ఇప్పుడు 'సైబర్ టవర్స్'గా మనం పిలుచుకుంటున్న భవంతికి 1993లోనే నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి (కాంగ్రెస్) శంకుస్థాపన చేశారు. దాన్ని మరుగుపరిచి, ఆ ప్రాంతంలో తనకు కావలసిన వారు, బినామీలు భూములు కొనుగోలు చేసేంత వరకు మూడు నాలుగేళ్ల పాటు చంద్రబాబు జాగు చేశారు. ఈ ఆలస్యం కారణంగా ఐటీలో తొలిస్థానంలో ఉండవలసిన హైదరాబాద్‌ను బెంగళూరు అధిగమించింది. ఆ రకంగా హైదరాబాద్ ఐటీ రంగానికి చంద్రబాబు చేసింది ద్రోహం!

వడ్డించేవాడు మనవాడైతే కడ పంక్తిన

వాస్తవానికి హైదరాబాద్‌లో ఐటీ రంగానికి ఆద్యులెవరు? భవిష్యత్తులో ఐటీ రంగం పోషించబోయే పాత్రను అర్థం చేసుకున్న దార్శనికుడు... నాటి ప్రధాని పీవీ నరసింహారావు. 'సాఫ్ట్‌వేర్ పార్క్స్ ఆఫ్ ఇండియా' పేరుతో ఐదారు నగరాల్లో ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. సహజంగానే ఆయనకు హైదరాబాద్‌పై ఉండే మక్కువతో మొదటి పార్క్‌ను హైదరాబాద్‌కు కేటాయించారు. ఇప్పుడు 'సైబర్ టవర్స్'గా మనం పిలుచుకుంటున్న భవంతికి 1993లోనే నాటి ముఖ్యమంత్రి ఎన్. జనార్దన్ రెడ్డి (కాంగ్రెస్) శంకుస్థాపన చేశారు. దాన్ని మరుగుపరిచి, ఆ ప్రాంతంలో తనకు కావలసినవారు, బినామీలు భూమలు కొనుగోలు చేసేంత వరకు మూడు నాలుగేళ్ల పాటు చంద్రబాబు జాగు చేశారు. ఈ ఆలస్యం కారణంగా ఐటీలో తొలిస్థానంలో ఉండవలసిన హైదరాబాద్‌ను బెంగళూరు అధిగమించింది. ఆ రకంగా హైదరాబాద్ ఐటీ రంగానికి చంద్రబాబు చేసింది ద్రోహం!
వడ్డించేవాడు మనవాడైతే కడ పంక్తిన కూర్చున్నా ధోకా లేదంటారు. వర్తమాన చరిత్రను రికార్డు చేసే వార్తాపత్రికలకు చంద్రబాబు కావల్సినవాడయ్యారు. కనుక ఐటీని కనిపెట్టినవాడనే భుజకీర్తులను ఆయనకు తగిలించారు. 'కామమ్మ మొగుడంటే కామోసు' అనుకున్నట్టు ఆయన నిజంగానే తాను ఐటీ ఫౌండర్‌నని నమ్మడం మొదలుపెట్టారు.

కూర్చున్నా ధోకా లేదంటారు. వర్తమాన చరిత్రను రికార్డు చేసే వార్తాపత్రికలకు చంద్రబాబు కావల్సినవాడయ్యారు. కనుక ఐటీని కనిపెట్టినవాడనే భుజకీర్తులను ఆయనకు తగిలించారు. 'కామమ్మ మొగుడంటే కామోసు' అనుకున్నట్టు ఆయన నిజంగానే తాను ఐటీ ఫౌండర్‌నని నమ్మడం మొదలు పెట్టారు. కానీ కాంగ్రెస్ పార్టీ వారైనా వాస్తవాలను వెలుగులోకి తెచ్చి ఆ క్రెడిట్‌ను తీసుకోవాలి కదా? విచిత్రంగా కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థి అయిన బీఆర్ఎస్ వాళ్లే దీన్ని గుర్తించి క్రెడిట్‌ను కాంగ్రెస్‌కు ఇస్తున్నారు. కానీ కాంగ్రెస్ వాళ్లు మాత్రం అందుకు ఒప్పుకోవడం లేదు. ఈ గజమాల చంద్రబాబు మెడలోనే ఉండాలని తెగ ఉబలాటపడుతున్నారు. దాని కొనసాగింపే నిన్నటి 'ఇండియా టుడే' సమావేశంలో రేవంత్ చెప్పిన మాటలు.

చంద్రబాబు ప్రారంభించిన ఐటీతో పాటు ఔటర్ రింగ్ రోడ్డును కూడా తాము కొనసాగించామని రేవంత్ చెప్పారు. సైబర్ టవర్స్‌కు కాంగ్రెస్ వాళ్లు శంకుస్థాపన చేస్తే, ఆలస్యం చేసైనా చంద్రబాబు నిర్మించి ప్రారంభించాడు. ఐటీ ప్రారంభంలో చంద్రబాబు పాత్ర కూడా ఉన్నదని చెబితే ఎంతో కొంత అతుకుతుంది. ఔటర్ రింగురోడ్డును బాబు తలకు ఎట్లా చుట్టేస్తారు? 2004 ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. దానిప్రకారం మియాపూర్ నుంచి శంషాబాద్ వరకు 150 అడుగుల వెడల్పుతో రోడ్డును నిర్మించాలి. మియాపూర్ నుంచి గచ్చిబౌలి వరకు అప్పటికే రోడ్డు ఉన్నది. దాన్ని కొంచెం వెడల్పు చేస్తే సరిపోతుంది. అక్కడ నుంచి శంషాబాద్ వరకు 150 అడుగుల వెడల్పుతో 27 కి.మీ. రోడ్డును కొత్తగా వేయాలి. ఇది ప్రకటన మాత్రమే! కాగితం కదిలిందీ లేదు. సర్వే జరిగిందీ లేదు. ఈ నోటిఫికేషన్ కూడా హైదరాబాద్ పడమటి ప్రాంతాన్ని మాత్రమే కవర్ చేస్తుంది.

నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డును అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలనే ప్రతిపాదన వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జీవం పోసుకున్నది. 500 అడుగుల వెడల్పుతో, 175 కి.మీ. పొడవునా నిర్మించాలని సంకల్పించి, సర్వేలను ముగించి, శరవేగంగా భూసేకరణను కూడా పూర్తి చేసింది ఆయన హయాంలోనే! ఈ భూసేకరణ సమయంలోనే రాష్ట్ర ప్రభుత్వంతో రామోజీరావు కయ్యానికి దిగి, 'పెద్దలా? గద్దలా..?' పేరుతో విష్రపచారాన్ని ప్రారంభించారు. ఆయన భూముల్లో కొద్ది భాగం రోడ్డు కోసం సేకరించవలసి వచ్చింది. దాన్ని మినహాయించాలంటే రోడ్డు వంకర తిరగాలి. సాంకేతికంగా ఇది సాధ్యమయ్యే పని కాదు గనుక ఆయన సలహాను వైఎస్సార్ ప్రభుత్వం మన్నించలేకపోయింది. దాంతో ప్రభుత్వంపై ఆయన యుద్ధాన్ని ప్రకటించారు. భూసేకరణ దశలోనే జరిగిన ఈ రభస ఇప్పటికే చాలామందికి గుర్తే!

భూసేకరణ పూర్తి చేయడమే గాక రోడ్డు నిర్మించడంలో కూడా 90 శాతాన్ని రాజశేఖరరెడ్డి పూర్తి చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం మిగతా భాగాన్ని పూర్తి చేసి సుందరీకరణ, విద్యుదీకరణ వంటి పనులను చేపట్టింది. వాస్తవాలు ఇలా వుంటే ఔటర్ రింగ్ రోడ్డులో ఎటువంటి పాత్ర లేని చంద్రబాబు ఖాతాలో దాన్ని వేయడం యెల్లో మీడియాకు, తెలుగుదేశం వీరాభిమానులకు మాత్రమే సాధ్యమయ్యే సాహసం. ఈ సాహస పోటీలో వాళ్లను తలదన్నేలా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నది. తాము మాత్రమే సొంతం చేసుకోవాల్సిన ప్రతిష్ఠలో అర్ధ భాగాన్ని చంద్రబాబుకు సమర్పించేందుకు వారు సిద్ధపడుతున్నారు.

మహాభారతంలో ద్రోణాచార్యుడు, పాంచాల రాజైన ద్రుపదుడు బాల్యస్నేహితులు. కష్టాల్లో ఉన్న ద్రోణుడు ఒకసారి సాయం కోసం ద్రుపదుడి దగ్గరకు వెళ్లాడట. ద్రుపదుడు అవమానించి పంపాడు. ఆ కోపాన్ని చాన్నాళ్లపాటు ద్రోణుడు కడుపులో దాచుకున్నాడు. కురు, పాండవ రాకుమారులకు విద్య నేర్పిన తర్వాత కడుపులోని అక్కసును వాళ్ల ముందు ద్రోణాచార్యుడు వెళ్లగక్కాడు. వెంటనే అర్జునుడు బయల్దేరి ద్రుపదుణ్ణి బంధించి తెచ్చి గురువు ముందు నిలబెడతాడు. ఆ విధంగా గురుదక్షిణ చెల్లిస్తాడు. చంద్రబాబు తాను వేసుకున్న విజనరీ ముసుగుకు అమరావతి రియల్ ఎస్టేట్ వెంచర్‌లో ఘోర అవమానం జరిగింది. ఆ ప్రాజెక్టు ఆచరణ సాధ్యమయ్యేది కాదన్న అభిప్రాయం రోజురోజుకూ బలపడుతున్నది. తనను నమ్మి పెట్టుబడులు పెట్టిన కష్టమర్ల నుంచి ఒత్తిడి ఎదురవుతున్నది. ఈ దశలో ప్రాజెక్టు ఆచరణ సాధ్యమేనన్న ఊరట దొరకాల్సిన అవసరం బాబుకు ఏర్పడి ఉండవచ్చు.

ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రభుత్వం భూసేకరణ ద్వారా ఓ గ్రీన్ ఫీల్డ్ సిటీ ఏర్పాటును ప్రకటిస్తే చంద్రబాబుకు బోలెడంత ఊరట. తన విజన్‌ను పక్క రాష్ట్రాలు

ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రభుత్వం భూసేకరణ ద్వారా ఓ గ్రీన్ ఫీల్డ్ సిటీ ఏర్పాటును ప్రకటిస్తే చంద్రబాబుకు బోలెడంత ఊరట. తన విజన్‌ను పక్క రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయని చెప్పుకోవచ్చు. కేవలం ప్రకటన చాలు. ఆ తర్వాత కొంచెం ప్రచారం చాలు. అంతకు మించి అది ముందుకు కదిలే అవకాశాలు లేవు. ఈ ప్రకటనతో లాభపడే మొదటి వ్యక్తి రామోజీరావు. ఔటర్ రింగ్ రోడ్డుకూ, రాచకొండ గుట్టలకు మధ్యన రామోజీ ఫిలిం సిటీ ఉంటుంది. పక్కనే రాచకొండ నగరం ప్రచారంతో తన ఫిలిం సిటీ భూముల విలువ పెరుగుతోంది. ఒకప్పుడు లక్ష నాగళ్లతో ఫిలిం సిటీని దున్నేయాలన్న నినాదాల బదులు లక్షల కోట్ల విలువైన ల్యాండ్ బ్యాంక్‌గా అది మారుతోంది. ఆ భూముల చట్టబద్ధత, వివాదాలు వగైరా వేరే అంశం.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సారథి రేవంత్ రెడ్డికి పూర్వాశ్రమంలో చంద్రబాబు గురువు. చంద్రబాబుకు రామోజీ గురువు. రాచకొండ నగర ప్రకటన ఈ గురుపరంపర కోరిన దక్షిణ కావచ్చు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ అధిష్ఠానానికీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలకూ ఎందుకు పట్టడం లేదు? ఎవరి అవసరాలు వారివి!

కూడా అనుసరిస్తున్నాయని చెప్పుకోవచ్చు. కేవలం ప్రకటన చాలు. ఆ తర్వాత కొంచెం ప్రచారం చాలు. అంతకు మించి అది ముందుకు కదిలే అవకాశాలు లేవు. ఈ ప్రకటనతో లాభపడే మొదటి వ్యక్తి రామోజీరావు. ఔటర్ రింగ్ రోడ్డుకూ, రాచకొండ గుట్టలకూ మధ్యన ఫిలిం సిటీ ఉంటుంది. పక్కనే రాచకొండ నగరం ప్రచారంతో తన ఫిలిం సిటీ భూముల విలువ పెరుగుతోంది. ఒకప్పుడు లక్ష నాగళ్లతో ఫిలిం సిటీని దున్నేయాలన్న నినాదాల బదులు లక్షల కోట్ల విలువైన ల్యాండ్ బ్యాంక్‌గా అది మారుతోంది. ఆ భూముల చట్టబద్ధత, వివాదాలు వగైరా వేరే అంశం.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సారథికి పూర్వాశ్రమంలో చంద్రబాబు గురువు. చంద్రబాబుకు రామోజీ గురువు. రాచకొండ నగర ప్రకటన ఈ గురుపరంపర కోరిన దక్షిణ కావచ్చు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ అధిష్ఠానానికీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలకూ ఎందుకు పట్టడం లేదు? ఎవరి అవసరాలు వారివి! గత సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చంద్రబాబు భారీగా ఆర్థిక సాయాన్నందించినట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అంతకు ముందు జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఖర్చు బాధ్యతను ఆయన తీసుకున్నందువల్లనే పొత్తు కుదిరిందన్న విషయం కూడా విదితమే. ఇప్పుడు కూడా ఆ బాధ్యతను కర్ణాటక కాంగ్రెస్‌తో పాటు బాబు వర్గం కూడా తీసుకున్నట్టు సమాచారం.

ఇటీవల కొందరు సినీ ప్రముఖులు, వ్యాపారులు, ఇతర రంగాల వారూ సుమారు 150 మంది హైదరాబాద్‌లోని ఓ క్లబ్‌లో సమావేశమై రాజకీయ చర్చలు జరిపినట్టు సమాచారం వచ్చింది. వీరిలో కొందరు అమరావతి రియల్ ఎస్టేట్ వెంచర్‌లో భూములు కొనుగోలు చేసినవారున్నారు. ఇంకొందరు తెలుగుదేశం పార్టీతో వ్యాపార, సామాజిక సంబంధాలున్నవారు. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలనీ, అందుకు అవసరమైన 'సహకారాన్ని' అందించాలనీ కూడా వారు తీర్మానించినట్టు తెలిసింది. ఇందుకు ప్రతిఫలంగా వారు ఆశించేది కూడా వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని కొంచెం పైకి లేపే జాకీ కావాలి. అమరావతి వెంచర్‌లో చిన్నపాటి కదలికైనా రావాలి. కర్ణుడి చావుకు ఆరు కారణాలన్నట్టు రాచకొండ ప్రకటనకు కూడా ఇటువంటి అనేక కారణాలుండవచ్చు. నగర రియల్ ఎస్టేట్ అవసరాలకు అత్యంత చేరువలో ట్రిపుల్ వన్ జీవో పరిధిలో లక్ష ఎకరాలు సిద్ధమవుతున్న సమయంలో డిమాండ్‌ను మించిన సప్లై అందుబాటులోకి వచ్చింది. రాచకొండ సిటీ ఆచరణాత్మకమవుతుందని ఎవరూ భావించడం లేదు. భావించాల్సిన అవసరం కూడా లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కావలసింది అరచేతిలో వైకుంఠం చూపడమే! అమరావతిలో బాబు చూపిన వైకుంఠం వికటించింది. ఇప్పుడు కాంగ్రెస్ 'హస్తం'లో దాన్ని కొత్తగా చూపించాలి. మెడికల్ బెయిల్ మీద హైదరాబాద్‌లో ఉన్న చంద్రబాబు తక్షణ మిషన్ ఇదే! క్యాటరాక్ట్ ఆపరేషన్ కోసం నాలుగు వారాల సమయం కావాలని బాబు న్యాయవాదులు గట్టిగా వాదించి 28వ తేదీ దాకా మెడికల్ బెయిల్ తెచ్చుకున్నారు. తెలంగాణలో ఎన్నికల ప్రచార ఘట్టం ఆ రోజున పూర్తవుతుంది.

vardhelli1959@gmail.com

ఇరాక్‌తో ఒకలా! ఇజ్రాయెల్‌తో మరోలా!!

అభిప్రాయం



సంగిరెడ్డి హనుమంత రెడ్డి

పాలస్తీనాలో భాగమైన గాజా రాజ్యరహిత పరిస్థితి... దాన్ని పాలిస్తున్న హమాస్‌ను తీవ్రవాదంలోకి నెట్టింది. ఇజ్రాయెల్‌లోని పాలస్తీనా బందీలను వదలమన్న ఐక్య రాజ్య సమితి 194వ తీర్మానాన్ని ఇజ్రాయెల్ ఖాతరు చేయలేదు. పైగా పాలస్తీనాను ఆక్రమించింది. తీవ్ర నిరసనలతో 2023 అక్టోబర్ ఏడున హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. ఇజ్రాయెల్ గాజాపై ప్రతీకార యుద్ధానికి దిగింది. ఈ చర్యను అనేక దేశాలు ఖండించాయి.

గతంలో భద్రతా మండలి 1441వ తీర్మానాన్ని 2002 నవంబర్ 8న ఏకగ్రీవంగా ఆమోదించింది. అనేక తీర్మానాల్లో నిర్ధారించినట్లు తన నిరాయుధీకరణ బాధ్యత నిర్వహణకు సద్దాం హుస్సేన్‌కు ఈ తీర్మానం తుది అవకాశాన్నిచ్చింది. 687వ తీర్మాన యుద్ధ విరమణ ఆదేశాన్ని ఇరాక్ పాటించలేదనీ, విధ్వంసక నిషిద్ధ ఆయుధాలను సంపాదించి, నిషేధిత క్షిపణులను తయారు చేసిందనీ, 1990–91లో కువైట్ ఆక్రమణలో తన సైనిక దోపిడీకి పరిహారం నిరాకరించిందనీ ఆరోపించింది. ఇరాక్ తప్పుడు వ్యాఖ్యానాలు, సమర్థనలు, ఈ తీర్మాన అమలు వైఫల్యం ఇరాక్ బాధ్యతల ఉల్లంఘన అని హెచ్చరించింది.

ఈ తీర్మానంలో ఇరాక్‌పై యుద్ధ ప్రసక్తి లేదు. ఐరాస పర్యవేక్షణ, పరిశీలన, తనిఖీ కమిషన్, అంతర్జాతీయ అణుశక్తి సంస్థ తనిఖీలను ఇరాక్ అనుమతించాలని పేర్కొన్నారు. 2002 సెప్టెంబర్‌లో అమెరికా అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యు. బుష్ ఐరాస సాధారణ సభలో ఇరాక్ తప్పులను చదివారు. ఆ తప్పులు: ఐరాస భద్రతా సమితి 1373వ (ఉగ్రవాద నిరోధక) తీర్మానాన్ని ఇరాక్ ఉల్లంఘించింది. ఇరాన్, ఇజ్రాయెల్, పాశ్చాత్య దేశాలపై దాడులకు పాల్పడుతున్న ఉగ్రవాద సంస్థలకు మద్దతిస్తోంది. అఫ్ఘానిస్తాన్ నుంచి తప్పించుకున్న అల్ ఖైదా ఉగ్రవాదులు ఇరాక్‌లో ఉన్నారు. ఐరాస మానవ హక్కుల కమిషన్ 2001లో ఇరాక్‌లో తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘనలను గమనించింది. ఇరాక్‌లో జీవ, రసాయన ఆయుధాలు, దీర్ఘ లక్ష్య క్షిపణుల తయారీ, ఉపయోగం ఐరాస తీర్మానాల అతిక్రమణ. ఐరాస పథకం ఆహారానికి చమురు డబ్బుతో ఇరాక్ ఆయుధాల కొనుగోలు.

భద్రతా మండలిలో వీటో హక్కు, శాశ్వత సభ్యత్వమున్న రష్యా, చైనా, ఫ్రాన్స్‌లకు ఇరాక్‌పై అమెరికా యుద్ధానికి దిగుతుందన్న అనుమానముంది. తీర్మానంలో తీవ్ర పరిణామాలు, పాదార్థిక ఉల్లంఘనలు వంటి పదాలు యుద్ధానికి దారితీయరాదని, ఇరాక్‌పై చర్యకు మరొక తీర్మానం అవసరమని రష్యా, ఫ్రాన్స్‌లు వాదించాయి. 1441వ తీర్మాన ముసాయిదాను తయారుచేసిన అమెరికా,



ఇంగ్లండ్‌లు, తీర్మానానికి అనుకూలంగా ఓటేసిన ఏకైక అరబ్బు దేశం సిరియా, ఈ తీర్మాన లక్ష్యం ఇరాక్ నిరాయుధీకరణని, దానికి ఇరాక్ సహకరించకపోతే భద్రతా మండలి తర్వాతి కార్యక్రమాన్ని నిర్ణయించాలని అన్నాయి. ఇరాక్ 2002 నవంబర్ పదమూడున తీర్మానాన్ని అంగీకరించింది. అమెరికా (ఐరాస) తీర్మాన ఆరోపణలు రుజువు కాలేదని ఐరాస తనిఖీ అధికారులు 2002 నవంబర్‌లో నివేదించారు. అదే ఏడాది డిసెంబర్‌లో ఇరాక్ 12 వేల పేజీల ఆయుధ నివేదికను ఇచ్చింది. ఏ ఐరాస సభ్య దేశమూ యుద్ధానికి అనుకూలం కాదు. అమెరికా, ఇంగ్లండ్‌లు చాలా తారుమారు పనులు చేశాయి. ఒకటి రెండు దేశాలు ఐరాస భద్రతా మండలిని ఆదేశించలేవని ఐరాస సభ్య దేశాలు ప్రకటించాయి. ఇరాక్‌పై యుద్ధం అసమ్మతమని న్యాయ కోవిదులు తమ అభిప్రాయాలను తెలిపారు. అయినా 2003 మార్చి 19న అమెరికా ఇరాక్‌పై యుద్ధానికి దిగింది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, పోలండ్‌లు ఇరాక్‌పై యుద్ధం చేశాయి. 2003 మే వరకు వరకు యుద్ధం సాగింది. ఇరాక్ సర్వనాశనమైంది. సద్దాం హుస్సేన్‌ను బంధించి ఉరిదీశారు. ఐరాస ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ ఇరాక్‌పై యుద్ధం చట్టవ్యతిరేకమనీ, ఐరాస వ్యవస్థాపక ఒప్పంద ఉల్లంఘననీ 2004 సెప్టెంబర్‌లో ప్రకటించారు.

యుద్ధనివారణ కోసం ఐరాస సభ్య దేశాలు ఒక దేశంపై మరొక దేశం దాడిని ఆపాలన్నది రెండవ ప్రపంచ యుద్ధ విధ్వంసం తర్వాత ఏర్పడ్డ ఐరాస ప్రధాన లక్ష్యం. ఇజ్రాయెల్ ఐరాస సభ్య దేశం. పాలస్తీనా, వాటికన్ నగరం ఐరాస పరిశీలన దేశాలు. యుద్ధ నిరోధంలో పాలస్తీనా కంటే ఇజ్రాయెల్‌పై ఎక్కువ బాధ్యత ఉంది.

అంతర్జాతీయ మానవత్వ చట్టాలను పాటించి, మానవత్వంతో గాజాలో ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఆపాలనీ, ప్రజలకు అత్యవసర ఆహార, ఔషధాలను అందించాలనీ, బందీలను వదలాలనీ ఐరాస సర్వసభ్య సాధారణ సభ 2023 అక్టోబర్ 27న తీర్మానించింది. ఈనాటికీ ఈ తీర్మానాన్ని ఇజ్రాయెల్ అమలు చేయలేదు. యుద్ధాన్ని ఆపలేదు. అమెరికా... ఇజ్రాయెల్ పక్షం వహిస్తోంది. కనీసం తాత్కాలిక విరామాన్ని పాటించమని అమెరికా మిత్ర దేశాలే కోరాయి. ఐరాస 1441వ తీర్మాన చట్టవ్యతిరేక దుర్వినియోగానికి, ఐరాస ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడ్డ అమెరికా, అలాగే ఇరాక్‌పై యుద్ధంలో పాల్గొన్న ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, పోలండ్‌లు నేటి ఐరాస తీర్మానాన్ని ఎందుకు అమలు చేయించవు? ఇరాక్‌ను కక్షతో శిక్షించిన అమెరికా మానవత్వంతో ఇజ్రాయెల్‌ను ఎందుకు దండించదు?

వ్యాసకర్త ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం జాతీయ కార్యదర్శి | 9490 20 4545

అభేదం

సహజ కవి, భక్త కవి బమ్మెర పోతన పరమ శివ భక్తుడు. అయినా మహా భాగవత రచన చేయాలనే సంకల్పంతో ఒకరోజు పవిత్ర గౌతమీ గంగలో స్నానం చేసి, ఎత్తయిన ఇసుక తిన్నె మీద మహేశ్వర ధ్యానంలో నిశ్చలంగా కూర్చున్నాడు. సీతా సమేతుడైన రామచంద్రుడు పోతన ధ్యానంలో సాక్షాత్కరించాడు. తనకు అంకితంగా మహా భాగవతాన్ని తెలుగు చేయమన్నాడు. పోతన భాగవతం రచించి 'హరికి నందగోకుల విహారికి' శ్రీకృష్ణునికి సమర్పణం చేశాడు. ఇది అత్యద్భుతం. ఆశ్చర్యకరం.

జ్యోతిర్మయం

శ్రీమన్నారాయణుని కథలు రాయాలనుకున్న పోతన తన ఇష్ట దైవం శివుని ధ్యానించాడు. శివుని ధ్యానిస్తున్న అతనికి శ్రీరాముడు ఎలా ప్రత్యక్షమయ్యాడు? శ్రీరాముడు తన కివ్వమన్న కృతిని పోతన కృష్ణునికి అంకితం చేయటం ఏమిటి? ఈ మహా మాయా నాటకమంతా శ్రీహరికి, శివునికి, రాముడికి, కృష్ణునికి అభేదం చెప్పటానికే! దేవుడు ఒక్కడే. ఆ యా రూపాలన్నీ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణలకు భగవంతుడు ఆ యా సందర్భాలలో దాల్చిన రూపాలే అని చెప్పటానికే!

ఆనాటి సమాజంలో చెలరేగిన శైవ, వైష్ణవ పరస్పర సంఘర్షణను శాంతింప చేయటానికి, సమరస భావాన్ని నెలకొల్పటానికి పోతన హరిహరాద్వైత భావనను చెప్పాడు. తిక్కన హరి హర నాథునికి తన భారతాన్ని అంకితం చేసి శివ కేశవ అభేదాన్ని చాటి చెప్పాడు. మహా కవుల చర్యలు, రచనలు సమాజ శ్రేయస్సు, లోక కల్యాణాల కోసమే!

– డాక్టర్ చెంగల్వ రామలక్ష్మి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

సాక్షి, హైదరాబాద్

బతుకు దెరువు కోసం వలస వెళ్లిన ఓటర్లే ఈ ఎన్నికల్లో తమ భవితవ్యాన్ని మారుస్తారని బరిలో ఉన్న పలువురు అభ్యర్థులు భావిస్తున్నారు. వారి ప్రసన్నం కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వలస వెళ్లిన ఓటర్లు పదివేల మందికిపైనే ఉంటారు. వీరి ఓటింగ్ అభ్యర్థి గెలుపోటములను ప్రభా వితం చేసే వీలుంది. దీంతో పోటాపోటీ ఎన్నికలు జరిగే స్థానాల్లో ఏ ఒక్క ఓటును తేలికగా విడిచిపెట్టకూడదని అభ్యర్థులు నిర్ణయించుకున్నారు. ఈక్రమంలో దూర ప్రాంతాల నుంచి వారిని రప్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం ప్రతీ పది మందికి ఓ సమన్వయకర్తను నియమి స్తున్నారు. సంబంధిత గ్రామాల్లో కార్యకర్తలకు ఈ బాధ్యతలు అప్పగిస్తున్నారు.

వలస ఓటర్ల వేట

పోలింగ్ నాడు ఇక్కడికి రప్పించేందుకు ప్రత్యేక యంత్రాంగం

ముందే డబ్బులు పంపుతున్న నేతలు

వారిని తీసుకొచ్చే బాధ్యత గ్రామ నేతలకు

..ప్రతీ ఓటు కీలకంగా భావిస్తున్న అభ్యర్థులు

బతుకుతెరువు కోసం వేరే ఊళ్లకు వెళ్లిన ఓటర్లకు ఎర



రంగంలోకి ప్రత్యేక బృందాలు

రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఏదో ఒక ఉద్యోగం కోసమో, పిల్లల చదువుల కోసమో హైదరాబాద్ వచ్చిన వాళ్ళున్నారు. వీళ్ళకు ఇప్పటికీ ఓట్లు, రేషన్ కార్డులు వారి సొంత గ్రామాల్లోనే ఉన్నాయి. ఇప్పుడు ఈ వలస ఓటర్లను రప్పించేందుకు అభ్యర్థులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. వారి చిరునామా, ఫోన్ నంబరుతో ఓ డేటాబేస్ రూపొందించడానికి సాంకేతిక నిపుణులూ ఇందులో ఉంటున్నారు. వివిధ పార్టీల నుంచి అందిన సమాచారాన్ని బట్టి ప్రతీ రెండు గ్రామాలకు ఒక్కో బృందం పనిచేస్తోంది. ఒక్కో బృందంలో ఐదుగురు సభ్యులుంటున్నారు. నియోజకవర్గం వారీగా వలస ఓటర్ల వివరాలను కంప్యూటరీకరణ చేసేందుకు మరో పది మంది డేటా ఆపరేటర్లను ఏర్పాటు చేసుకుంటు న్నారు. వీరితో మాట్లాడటం, వారికి ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా డబ్బులు పంపే యంత్రాంగం కూడా ప్రత్యేకంగా ఉంటోంది. ఓటరు కచ్చితంగా ఏ పార్టీకి ఓటు వేస్తాడనే అంచనాలను ఆయా ప్రాం తాల్లోని నాయకుల ద్వారా సేకరిస్తున్నారు. ఇక పూణే, షోలాపూర్, సూరత్ వంటి ప్రాంతాలకు అభ్యర్థుల ప్రతినిధులు స్వయంగా వెళ్ళి వలస ఓటర్లను కలుస్తున్నారు. ఎన్నికలకు కనీసం రెండు రోజుల ముందే గ్రామాలకు రప్పిం చాలని నేతలు భావిస్తున్నారు.

ఏయే నియోజకవర్గాల్లో ఎక్కువంటే..

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మునుగోడు, దేవరకొండ, భువ నగిరి, ఆలేరు, తుంగతుర్తి, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లోనే 2 లక్షల మంది ఓటర్లు వివిధ ప్రాంతాల్లో ఉన్నట్టు గుర్తించారు. ఒక్క మునుగోడు నియోజకవర్గంలోనే 40 వేలమందికి పైగా వలస ఓటర్లున్నట్టు లెక్కగట్టారు. వీళ్లంతా హైదరాబాద్, భీవండి, ముంబై, సూరత్, షోలాపూర్ ప్రాంతాల్లో వివిధ పనులు చేసుకుంటున్నారు.
- దేవరకొండ నియోజకవర్గంలో 25 వేల మంది వరకూ వలస ఓటర్లున్నట్టు తెలుసుకున్నారు. వీళ్లు హైదరాబాద్, మాచర్ల, విజయవాడ, విశాఖపట్నం తది తర ప్రాంతాల్లో ఉపాధి కోసం వెళ్లారు. భువనగిరి, ఆలేరుల్లో దాదాపు 20 వేల మంది, తుం గతుర్తి, సాగర్, సూర్యాపేటల్లో పదివేలకు తక్కువ కాకుండా వలస ఓటర్లు ఉంటారని ప్రధాన పార్టీలు లెక్కలేశాయి.
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వెనుకబడిన ప్రాంతంగా చెప్పుకునే ఓ నియోజకవర్గంలో 18 వేల వలస ఓటర్లు ఉంటాయని ఓ ప్రధాన పార్టీ లెక్కలేసింది. ముంబై, సోలాపూర్, పుణేలో వివిధ పనులు చేసు కునే వీళ్ల కోసం ఆయా సామాజిక వర్గం నుంచే కొంతమం దిని బృందంగా ఏర్పాటు చేసి, పోలింగ్‌కు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. పాలమూరు నియోజకవర్గంలోని రెండు మండలాల పరిధిలో 6 వేలమంది వలస ఓటర్లున్నారు. అక్కడ ఈ ఓట్లే కీలకంగా భావిస్తున్నారు. దీంతో ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. వారిని రప్పించేందుకు రేషన్ డీలర్ల సాయం కూడా తీసుకుంటున్నారు.
- నారాయణపేట, కొడంగల్, వనపర్తి నియోజకవర్గాల్లో వలస ఓటర్లు 15 వేలకు పైగానే ఉంటారు. మహబూబ్ నగర్, దేవరకద్ర, మక్తల్, అచ్చంపేట, నాగర్ కర్నూల్ నియోజకవర్గా ల్లోనూ 10 వేల ఓట్లరు ఉంటారని అంచనా. నారాయణపేట నియోజకవర్గంలోని నారాయణపేట, ధన్వాడ, కోయిల కొండ ప్రాంతాలకు చెందిన వలస కార్మికులు ఎక్కువగా ఉన్నారు. కొడంగల్ నియో జకవర్గంలోని మద్దూరు, కోస్గి, బొంరాస్‌పేట మండలాల ప్రజలు ఇతర రాష్ట్రాల్లో స్థిరపడ్డారు. మహ బూబ్‌నగర్ జిల్లాలోని గండీడ్, మహ్మదాబాద్, హన్వాడ మండలాలకు చెందిన తండాలకు చెందిన వలస కార్మికులు భారీగా ఉన్నారు. వీరిని రప్పించేందకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

Interview



ఎన్నికలను 'పీపుల్స్ ఎజెండా'గా మార్చాలి

డబ్బిచ్చే వాడిదే తప్పు..

బొల్లోజు రవి

'ప్రజాస్వామ్యం ధనస్వామ్యం, కార్పొరేట్ స్వామ్యం అయిపోయింది. ఓటుకు నోటు ఎప్పుడైతే వచ్చిందో ప్రజాస్వామ్యా నికి అర్థం లేకుండా పోతోంది.. డబ్బు ఇస్తున్నవాడిది తప్పా.. తీసుకుంటున్న వాడిది తప్పా అంటే డబ్బు ఇచ్చే వాడిదే తప్పు. ఎందుకంటే నాయకుడనేవాడు ఆదర్శంగా ఉండాలి కాబట్టి డబ్బివ్వడం అనేది అతడి తప్పే అవుతుంది. ఈ ఎన్నికల్లో ప్రజల ఎజెండానే కీలకం కావాలి'అంటున్నారు సినీ విప్లవ దర్శకుడు, నటుడు ఆర్.నారాయణమూర్తి. 'దేశంలో పీడిత ప్రజల కోసం కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు మహోన్నతం. తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మంది అమరులయ్యారు. ప్రజా సమస్యలు ఎక్కడున్నా కమ్యూనిస్టులే ముందుకు వచ్చి పోరాటం చేస్తుంటారు' అని చెప్పిన ఆయన ఎన్నికల నేపథ్యంలో వివిధ అంశాలపై 'సాక్షి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే..

ధన ప్రలోభాలు పెట్టే నేతలను బహిష్కరించాలి

సీట్లు కాదు.. వామపక్షాలు కలిసి పోటీ చేయడం ముఖ్యం

కాంగ్రెస్, బీజేపీల్లోనూ వారసత్వ రాజకీయాలు

కులగణన చేయని వారు బీసీని సీఎం చేస్తారా?

ఏపీలో ప్రతికూల ప్రభావం.. ఆ భయంతోనే తెలంగాణలో టీడీపీ పోటీ చేయడంలేదు



ప్రముఖ దర్శకుడు ఆర్. నారాయణమూర్తి

ప్రపంచ కమ్యూనిస్టుల్లారా ఏకం కండి..

దేశంలో మొదట్లో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ఉం డేవి. తర్వాతి కాలంలో కమ్యూనిస్టు పార్టీలు అనేక చీలికలు పేలి కలు అయ్యాయి. త్యాగాలు, సిద్ధాంతాలు గొప్పవైనా ఇప్పుడు అలా ఆ పార్టీలు ఉండకపోవడంపై చాలా బాధపడుతున్నాను. ఒకటా రెండా.. ఎన్ని సీట్లు గెలుస్తామన్నది ముఖ్యం కాదు. ఎన్నికల పోరాటంలో వామపక్షాలు కలిసి పోటీ చేయాలి. అందుకు ప్రపంచ కమ్యూనిస్టులంతా ఏకం కావాలి.

బీజేపీ కులగణనకు ముందుకొస్తే అప్పుడు నమ్ముతాం

అధికారంలోకి వస్తే తెలంగాణలో బీసీని సీఎం చేస్తామని బీజేపీ అంటోంది. మహిళా బిల్లు పెట్టి దాన్ని ఇంకా పాస్ చేయలేదు. కులగణన చేయమంటే చేయట్లేదు. అలాంటప్పుడు బీసీలకు వారేం న్యాయం చేయగలరు? బీసీలకు మన దేశంలో అన్యాయం జరుగుతోంది. పార్లమెం టులో 13–14 శాతానికి మించి బీసీలు లేరు. వాస్తవంగా దేశంలో బీసీల జనాభా 54 శాతంగా ఉంది. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కులగణనకు ముందుకు రావాలి అప్పుడు బీసీ సీఎంను చేస్తామంటే మేం నమ్ముతాం.

భయంతోనే ఎన్నికల్లో వెనక్కి తగ్గిన టీడీపీ..

తెలుగుదేశం పార్టీ తెలంగా ణలో పోటీ చేస్తామని చివరలో వెనక్కి తగ్గింది. టీడీపీ ఎన్నికల్లో నిలబడకుం టే ఆ పార్టీ క్యాడర్ నైరాశ్యా నికి గురవుతుంది. వారు ఆ పార్టీలో మిగలరు. దాని పర్యవసానమే కాసాని జ్ఞానే శ్వర్ పార్టీ మారడం. ఇక్కడ సొంతంగానో, లేదా ఏదైనా పార్టీతో పొత్తుతోనే బరిలోకి దిగిన తర్వాత వ్యతిరేక ఫలి తాలు వస్తే, ఆ ప్రభావం ఆం ధ్రప్రదేశ్ మీద పడుతుందన్న భయం కూడా టీడీపీలో కని పించింది. అందుకే వెనక్కి తగ్గింది.

అన్ని పార్టీల్లోనూ వారసులు..

వారసత్వం అనేది దేశవ్యాప్తంగా అన్ని పార్టీల్లో ఉంది. వారసత్వానికి మేం వ్యతిరేకం అని మోదీ చెబుతున్నారు కానీ బీజేపీ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో ఎంతోమంది వారసులు ఎమ్మెల్యేలుగా లేరా? సాక్షాత్తూ హోం మంత్రి అమిత్ షా తనయుడికి క్రికెట్ బోర్డులో కీలక పదవి ఇవ్వలేదా? ఇక రాహుల్‌గాంధీ సీఎం కేసీఆర్‌పై చేస్తున్న విమ ర్శల సందర్భంగా వారసత్వం ప్రస్తావించడం మరీ విచిత్రం. కాం గ్రెస్‌కు మించిన కుటుంబ పాలన ఇంకెక్కడ ఉంది? వారిది వార సత్వం కాదా?

పార్టీ మారే వారిని బహిష్కరించాలి..

పార్టీలు మారడం సులువైంది. ఒక పార్టీ నుంచి గెలిచాక మరో పార్టీ లోకి వెళ్లిపోతున్నారు. ఇది దుర్మార్గం. దీన్ని నిరోధించడానికి పార్ల మెంటులో బిల్లుపెట్టాలి. సిద్ధాంతం, పార్టీని చూసి ఓటు వేస్తే, ఆ తర్వాత పార్టీ మారితే అలాంటి వారిని నిలదీయాలి. పార్టీలను మారే వారిని బహిష్కరించాలి. రోజుకు మూడు పార్టీలు మారడమా? ఇదేం విచిత్రం? అలాగే డబ్బులిచ్చేందుకు వచ్చే వారినీ బహిష్కరించాలి.

ఏం చేస్తారో బాండ్ రాసివ్వాలి..

ఎన్నికల్లో వచ్చే నాయకులను తమకేం చేస్తారో బాండ్ పేపర్ మీద రాసి సంతకం చేయాలని ప్రజలు కోరాలి. గెలిపించిన తర్వాత బాండ్ పేపర్‌లో రాసిన హామీలు అమలు చేయకపోతే, కోర్టుకు వెళ్లాలి. అలా ఎన్నికలను పీపుల్స్ ఎజెండాగా మార్చాలి. పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన అన్నింటినీ నెరవేర్చేలా మనం ఒత్తిడి చేయాలి.

గాసిప్ టైమ్

పీసీసీ అధ్యక్షుడే పెద్ద బౌన్సర్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయమైన గాంధీభవన్ ఎన్నికల వేళల్లో ఎప్పుడూ వార్తల్లోనే ఉంటుంది. టికెట్లు వచ్చినవారి సంతోషానికి, రాని వారి ఆవేదనకు ఇది వేదికవుతోంది. ఒక్కోసారి ఈ ఆవేదన ఆగ్రహంగా మారి పార్టీ కార్యాలయంలో మంటలు రేగిన సందర్భాలూ ఉన్నాయి. పగిలిన కిటికీలు, తలుపుల అద్దాలు చెల్లాచెదరై పడిపోయిన ఘటనలు, పార్టీ ఫ్లెక్సీలు, జెండాలు తగలబడిన ఉదంతాలు కూడా ఉన్నాయి. ఇక, గాంధీభవన్‌లోని ఓ ప్రధాన గేటుకు తాళం వేయడం అయితే తప్పనిసరి. అందుకేనే మో ఎప్పుడు అసెంబ్లీ టికెట్లు ప్రకటించినా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో బౌన్సర్లు కనిపిస్తుం టారు. 2014, 2018లో బౌన్సర్ల పహా రాలోనే గాంధీభవన్ ఉంది. కానీ, ఇప్పుడు టికెట్ల ప్రకటన పూర్తయిన తర్వాత కూడా బౌన్సర్ల జాడ లేదు. అయితే, ఈ బౌన్సర్ల గురించి పత్రికా విలేకరులో, కాంగ్రెస్ నేతలో ఆరా తీ యలేదు. గాంధీభవన్ పర్యవేక్షకుడు, సీనియర్ నేతకు బౌన్సర్ల ఏజెంట్ నుం చి ఫోన్ వచ్చిందంట. 'ఏంటి సార్.. ఈసారి మాకు ఇంకా ఫోన్ రాలేదు' అని అడగడంతో అవాక్కయిన సదరు నేత 'ఈసారి అవసరం లేదండీ... ఎవరొచ్చినా పెద్దగా గొడవలేమీ జరగట్లేదు. అయినా ఇప్పుడు మాకు మీతో పన్లేదు.. మా పీసీసీ అధ్య క్షుడే పెద్ద బౌన్సర్'అంటూ బదులిచ్చారట.

జంగ్ తెలంగాణ

గుర్తుంచుకునేలా.. 193 రకాల వస్తువులను గుర్తులుగా కేటాయిస్తున్న ఎన్నికల సంఘం

సాక్షి మంచిర్యాల డెస్క్: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తు ప్రధానమైనది. రిజిష్టర్డ్ పార్టీలకు ఎన్నికల సంఘం కామన్ సింబల్‌ను కేటాయిస్తుంది. ఇక స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉంటే ఈసీ సూచించిన గుర్తుల్లో ఒకటి ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఎయిర్ కండిషనర్, అల్మారా, ఆపిల్, ఆటోరిక్షా, బేబీవాకర్, బెలూన్, బ్యాంగిల్స్, బ్యాట్, బ్యాట్స్‌మెన్, బ్యాటరీ టార్చ్, బెల్ట్, బెంచ్, బ్రష్, బకెట్, కేక్, కెమెరా, డీజిల్ పంప్, ఫుట్‌బాల్, గ్యాస్ స్టవ్, గిఫ్ట్‌ప్యాక్, గ్రామఫోన్, హార్మోనియమ్, హాకీ అండ్ బాల్, లేడీ ఫింగర్, లాప్‌టాప్, లెటర్ బాక్స్, లూడో, మిక్సీ, నెయిల్‌కట్టర్, పెన్‌డ్రైవ్, కుండ, టెలిఫోన్, టెలివిజన్, టూత్‌బ్రష్, టూత్‌పేస్ట్.. ఇలా ఏ అక్షర క్రమం నుంచి డబ్ల్యూ వరకు 193 రకాల వస్తువు లను ఎన్నికల సంఘం గుర్తులుగా సూచించింది. స్వతంత్ర అభ్య ర్థులకు గుర్తుల కేటాయింపులో ఈసీ కొన్ని విధానాలు అవలంభి స్తుంది. స్వతంత్ర అభ్యర్థులు మూడు గుర్తులను ప్రాధాన్యత క్రమంలో సూచించాల్సి ఉంటుంది. ఈ గుర్తులను మిగతా ఎవరూ ఎంపిక చేసుకోకుంటే వాటిలో ఒకటి కేటాయిస్తుంది. ఒకే గుర్తును ఎక్కువ మంది ఎంపిక చేసుకుంటే రిటర్నింగ్ అధికారి లాటరీ ద్వారా ఒకరికి కేటాయిస్తారు.



జనసేనకు 32 స్థానాల్లో కామన్ సింబల్

జనసేన పార్టీ విజ్ఞప్తి మేరకు ఎన్నికల సంఘం తెలంగాణలోని 32 అసెంబ్లీ స్థానాల్లో కామన్ సింబల్‌ను కేటాయిస్తూ ఈ ఏడాది సెప్టెంబర్ 18న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ పార్టీకి గాజు గ్లాసు గుర్తును కేటాయించింది. కానీ, పొత్తులో భాగంగా బీజేపీ కేటా యించిన ఎనిమిది స్థానాల్లో మాత్రమే జనసేన పోటీ చేస్తోంది. ఈ స్థానాల్లో ఏడు చోట్ల మాత్రమే అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తు ఉంటుంది. జనసేన పార్టీ కోరిన 32 స్థానాల్లో తాండూర్ అసెం బ్లీ స్థానం లేకపోవడంతో ఎన్నికల సంఘం జాబితాలో లేదు. దీంతో ఇక్కడి అభ్యర్థి మరో గుర్తు ఎంచుకోవాల్సి ఉంటుంది.

రెండు చోట్ల ఎందుకు పోటీచేస్తారు?



కొమ్మినేని శ్రీనివాసరావు

ఎన్నికల్లో ఎవరైనా అభ్యర్థి రెండు, మూడుచోట్ల అసెంబ్లీ/లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎందుకు పోటీచేస్తారు? దానివల్ల లాభనష్టాలేంటి? తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మరోసారి ఈ అంశం చర్చకొచ్చింది. ఇక్కడ అత్యంత ఆసక్తికర అంశమేమి టంటే ముగ్గురు సీఎం అభ్యర్థులు రెండేసి చోట్ల పోటీలో ఉండటం, పరస్పరం పోటీ పడుతుండటం. ఇలా గతం లో ఉమ్మడి ఏపీలో ఎన్నడూ జరగలేదు. ఆ మాటకొస్తే ఇతర రాష్ట్రాల్లోనూ చాలా అరుదుగా జరుగుతుంటుం ది. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఉన్నప్పుడు రెండేసి నియోజకవర్గాలకు పోటీచేసే అంశాన్ని నియంత్రించాల ని ప్రతిపాదించారు. దీనివల్ల ఉప ఎన్నికలు జరపాల్సిన ఆవశ్యకత ఏర్పడి అనవసర వ్యయ భారం పడుతోంద ని భావించేవారు. ఈ ఖర్చును సంబంధిత అభ్యర్థి నుం చి వసూలు చేయాలని కూడా కొందరు వాదించేవారు. 1996కి ముందు మూడుచోట్ల పోటీ చేయడానికీ అవకా శం ఉండేది. అలా కొంతమంది చేశారు కూడా. ఆ తర్వా త దానిని రెండు నియోజకవర్గాలకు పరిమితం చేశారు. ఇలా రెండేసి చోట్ల పోటీచేసే వారిలో ప్రముఖ నేతలే ఎక్కువ. తమకు ప్రజల్లో ఉన్న అభిమానాన్ని చాటుకోవ డానికి, ఒకచోట పోటీ చేస్తే ఓడిపోతామని అనుమానం వచ్చినా జాగ్రత్తపడటానికి, ఇతరత్రా రాజకీయ కార ణాలతోనూ రెండేసి చోట్ల పోటీచేస్తుంటారు. కానీ ఈసారి తెలంగాణలో ఏకంగా ముగ్గురు నేతలు రెండేసి చోట్ల పోటీ చేయడం, పైగా వారు ముగ్గురు ఒకరిపై ఒకరు పోటీ పడటం ఈసారి ప్రత్యేకత అని చెప్పాలి.

కేసీఆర్ రెండు అసెంబ్లీ స్థానాల్లో పోటీచేయడం తొలిసారి..

తెలంగాణ సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నియోజక వర్గాల నుంచి రంగంలో దిగారు. గతంలో కేసీఆర్ రెం డుసార్లు అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాలకు పోటీ చేసి రికార్డు సృష్టించారు. కానీ ఇలా రెండు అసెంబ్లీ స్థానాల్లో ఒకేసారి పోటీచేయలేదు. కేసీఆర్‌పై కామా రెడ్డిలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పోటీకి దిగుతుండ గా, గజ్వేల్‌లో బీజేపీ అగ్రనేత, ఒకప్పుడు కేసీఆర్ మం త్రివర్గంలో సభ్యుడైన ఈటల రాజేందర్ బరిలోకి దిగు తున్నారు. రేవంత్, ఈటల ఇద్దరూ తమ పార్టీల తరపు న ముఖ్యమంత్రి అభ్యర్థులుగానే పరిగణనలో ఉన్నారు. కొడంగల్ సభలో రేవంత్ ఆ విషయం ప్రజలకు తెలియ చెప్పగా, ప్రధాని మోదీ పర్యటన సందర్భంలో బీజేపీ గెలిస్తే ఈటలను ముఖ్యమంత్రిని చేస్తామన్నారని వార్త లు వచ్చాయి. దానిని ధ్రువీకరిస్తూ ఈటల బహిరంగం గానే చెప్పేశారు. సాధారణంగా ఈ స్థాయి నేతలు ఇలా ఒకరిపై ఒకరు తలపడరు. ఎందుకంటే వారి రాజకీయ భవిష్యత్తు దెబ్బతినే అవకాశం ఉంటుంది. కానీ వీరిద్ద రూ తమకు పట్టున్న వేరే నియోజకవర్గాల్లోనూ పోటీలో ఉన్నందున అసెంబ్లీకి ఎన్నికయ్యే అవకాశాన్ని పదిలప రచుకున్నారని భావించవచ్చు. రేవంత్ కొడంగల్ నుం చి, ఈటల హుజూరాబాద్ నుంచి కూడా పోటీ చేస్తు న్నారు. కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డిలో పోటీచేయడంలో ఉద్దేశం గజ్వేల్‌లో ఓటమి భయంతోనే అని ప్రత్యర్థి పార్టీలు ఆరోపిస్తున్నా, అంత ఓడిపోయే పరిస్థితి ఉంద ని చెప్పలేం. నిజంగానే అలా జరిగితే బీఆర్ఎస్ అధికా రంలోకి రావడం కష్టమవుతుంది.పైగా గతంలో కేసీఆ ర్‌కు కాస్త పోటీ ఇచ్చిన ఒంటేరు ప్రతాపరెడ్డి ఇప్పుడు కేసీఆర్ పక్షానే ఉన్నారు. రెండో సీటుకు పోటీ చేయడం ద్వారా ఆ పరిసర నియోజకవర్గ ప్రజలపై ప్రభావం చూపే లక్ష్యం కూడా ఉంటుంది. ఉదాహరణకు 1983 శాసనసభ ఎన్నికల్లో కొత్తగా టీడీపీని స్థాపించిన ఎన్టీ ఆర్ గుడివాడతో పాటు తిరుపతిలో పోటీచేస్తారన్న సమాచారం రావడంతో ఆ ప్రాంతంలో విపరీత ప్రభా వం చూపి ప్రత్యర్థి కాంగ్రెస్ తీవ్రంగా నష్టపోయింది.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాపై ప్రభావం చూపడానికేనా?

మూడు దశాబ్దాల తర్వాత తెలుగు నాయకుడొకరు రెం డుచోట్ల పోటీ చేయడం అదే మొదలు కావడంతో అం దరి దృష్టిని ఆకర్షించింది. బహుశా కేసీఆర్ కూడా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాపై కొంత ప్రభావం చూపడానికి కామారెడ్డి నుంచి కూడా రంగంలో దిగి ఉం డొచ్చు. కామారెడ్డిలో ఇంతవరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న గంప గోవర్ధన్ తప్పుకుని కేసీఆర్‌కు అవకాశం ఇచ్చారు. సీఎం ఈ సీటును గెలిచాక ఆయనకు అవ కాశం ఇస్తారా? లేక తన కుమార్తె కవితకు ఇస్తారా అన్న చర్చ కూడా ఉంది. కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ ఈసారి కామారెడ్డిలో విజయం సాధించే పరిస్థితి ఉందన్న వార్తలు వస్తుండేవి. ఎప్పుడైతే కేసీఆర్ పోటీ చేస్తారని వార్తలొచ్చాయో సహజంగానే ఆయన విజయావకా శాలు దెబ్బతినే అవకాశం ఉంటుంది. అందుకే ఆయ నను నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి పంపి, రేవంత్‌రెడ్డి రిస్కు తీసుకుంటున్నారు. తాను పోటీచే యడం ద్వారా కేసీఆర్‌ను కొంతమేర కామారెడ్డికి పరిమితం చేయొచ్చన్న ఆలోచన ఉండొచ్చు. కానీ కేసీ ఆర్ దానిని పట్టించుకోకుండా ,ఈ నెలాఖరు వరకు దాదాపు 94 నియోజకవర్గాల్లో ప్రచారానికి షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు. రేవంత్ నిజానికి గత ఎన్నికల్లో కొడంగల్ నుంచి పోటీచేసి ఓడిపోయారు. కానీ తదుపరి మల్కాజిగిరి లోక్‌సభ స్థానానికి పోటీచేసి పుం జుకోగలిగారు. తనను గెలిపిస్తే సీఎం చాన్స్ ఉంటుం దని చెప్పడంతోపాటు స్థానికంగా కొన్ని ఏర్పాట్లు చేసుకుని వివిధ నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం చేయాల్సి ఉంటుంది.

రేవంత్ తలనొప్పి తెచ్చుకోవడమే...

రేవంత్ కామారెడ్డి నుంచి పోటీచేయడం వల్ల కేసీఆర్‌కు ఎంత ఇబ్బందో తెలియదు గానీ, ఆయన మాత్రం తలనొప్పి తెచ్చుకోవడమే. ఎందుకంటే కేసీఆర్‌పై గెలిస్తే సంచలనమే అవుతుంది. కానీ ఓటమిపాలై అది కూడా భారీ తేడాతో అయితే ప్రతిష్ట దెబ్బతింటుంది. అదే సమయంలో కొడంగల్‌కు ఎక్కువ టైమ్ కేటాయించలే కపోతే ఆయన ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. కొడంగల్‌లో తనను ఓడించడానికి కుట్ర జరుగుతోం దని ఆయనే ఆరోపించారు. అలాగే ఈటల హుజూరా బాద్‌లో ఆరుసార్లు టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నుంచి, ఒకసారి బీజేపీ పక్షాన గెలిచారు. టీఆర్ఎస్‌కు రాజీ నామా చేశాక జరిగిన ఉప ఎన్నికలో భారీ విజయం సాధించడం ఆయనకు ప్రతిష్ట తెచ్చింది. అదే ఊపుతో గజ్వేల్ నుంచి కూడా ఆయన రంగంలో దిగారు. ఇక్కడ కేసీఆర్‌ను ఓడించడం అంత ఈజీ కాదు. అయినా ఒక చాన్స్ తీసుకుంటున్నారు. అదే టైమ్‌లో హుజూరాబా ద్‌లో తన బేస్‌ను కూడా రక్షించుకోవాల్సి ఉంటుంది. లేకుంటే రెంటికి చెడ్డ రేవిడి అయ్యే పరిస్థితి వస్తుంది.


ఓడిన ఘట్టాలు

రెండుచోట్ల పోటీచేసిన నేతలు గతంలో గెలిచిన సంద ర్భాలతోపాటు ఓడిన ఘట్టాలూ ఉన్నాయి. ఈ విష యంలో ఎన్టీఆర్‌ది ఒక రికార్డు అని చెప్పాలి. ఆయన 1983లో గుడివాడ, తిరుపతి, 1985లో నల్లగొండ, హిం దూపూర్, గుడివాడ నుంచి పోటీచేసి చరిత్ర సృష్టిం చారు. కానీ 1989లో కల్వకుర్తి, హిందూపూర్ నుంచి పోటీచేసి కల్వకుర్తిలో ఓడిపోయారు. అప్పుడు పార్టీ కూడా అధికారంలోకి రాలేదు. 1994లో టెక్కలి, హిం దూపూర్ నుంచి గెలిచారు. ఆ తర్వాత చిరంజీవి తిరుప తి, పాలకొల్లు నుంచి పోటీచేసి తిరుపతిలో మాత్రమే గెలవగలిగారు. ఆయన సోదరుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్ గాజువాక, భీమవరం నుంచి పోటీచేసి రెండుచోట్లా ఓడిపోయారు. తెలంగాణలో పెండ్యాల రాఘవరావు అనే కమ్యూనిస్టు నేత 1952లో హన్మకొం డ, వర్ధన్నపేట అసెంబ్లీ సీట్లకు, వరంగల్ లోక్‌సభ సీటుకు పోటీచేసి మూడుచోట్లా గెలిచారు. ఆ తర్వాత అసెంబ్లీ సీట్లు వదులుకుని లోక్‌సభను ఎంపిక చేసుకు న్నారు. మరోనేత రాంగోపాల్ రెడ్డి 1962లో బోధన్, మేడారం నుంచి ఇండిపెండెంట్‌గా ఎన్నికవడం విశేషం . లోక్‌సభకు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో ఒకే ఎన్ని కలో రెండుచోట్ల పోటీచేసిన నేతలు లేరనే చెప్పాలి. ఏదే మైనా తెలంగాణలో ఈసారి ముగ్గురు సీఎం అభ్యర్థులు ఎన్నికల గోదాలో దిగడం సంచలనమే. ఒక్కోసారి పెద్ద నేతలు చిన్న నేతల చేతిలో ఓడిపోతుండటం కూడా జర గవచ్చు. ఉదాహరణకు తమిళనాడు మాజీ ముఖ్యమం త్రి కామరాజ్ నాడార్ ఎవరికీ పెద్దగా తెలియని శ్రీనివా సన్ చేతిలో ఓడిపోయారు. ఇందిరాగాంధీ రాయ్‌బరే లీలో రాజ్ నారాయణ అనే చిన్న నేత చేతిలో పరాజయం పాలయ్యారు. ముఖ్యమంత్రి కాకముందు టి.అంజయ్య ముషీరాబాద్‌లో కార్మిక నేత నాయిని నర సింహారెడ్డి చేతిలో ఓడిపోయారు. తర్వాత కాలంలో ఆయనకు సీఎం అవకాశం వచ్చినప్పుడు ఏకగ్రీవంగా నెగ్గారు. ఎన్టీఆర్‌ను చిత్తరంజన్ దాస్ అనే కాంగ్రెస్ నేత కల్వకుర్తిలో ఓడించారు. ప్రఖ్యాత నేతలు ప్రకాశం పం తులు, నీలం సంజీవరెడ్డి వంటివారు సైతం అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన నేతలే. సంజీవరెడ్డి స్వయంగా తన బావమరిది తరిమెల నాగిరెడ్డి చేతిలో ఓడిపో యారు. ఇలా వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల్లో పలు చిత్రాలు కూడా జరుగుతుంటాయి. మరి తెలంగాణలో ఎలాంటి ఫలితాలు వస్తాయో, ఎవరి భవిష్యత్తు ఎలా మారుతుందో చూద్దాం!



34 కాలనీలు.. 85 నామినేషన్లు

మేడ్చల్, బోడుప్పల్ వక్ఫ్ భూమి బాధితుల మూకుమ్మడి నామినేషన్



మేడ్చల్: ఏళ్ల క్రితం చట్ట ప్రకారంగా కొనుగోలు చేసిన భూముల్లో వారు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. అయితే ఓ వ్యక్తి ఫిర్యాదుతో వారి స్థలాలు వక్ఫ్ భూములని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో తమ సమస్యలను పట్టించుకోవాలని మేడ్చల్ బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 30 కాలనీల ప్రజలు 85 మందితో అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్లు వేసి నిరసన తెలిపారు. బోడుప్పల్ ప్రాంతంలో ఆర్ఎన్ఎస్ కాలనీ, పెంటారెడ్డి కాలనీ, మారుతీనగర్, ఘట్‌కేసర్‌కు చెందిన మధురానగర్ తదితర 30 కాలనీల ప్రజలు నాలుగేళ్లుగా విచిత్ర సమస్యను ఎదుర్కొంటున్నారు. బోడుప్పల్ ప్రాంతంలో 30 సర్వే నంబర్లలో 300 ఎకరాలు, ఘట్‌కేసర్ పరిధిలో 10 ఎకరాలు భూమి ఉంది. 40 ఏళ్ల క్రితం అవన్నీ వెంచర్లుగా మారిపోయాయి. బోడుప్పల్, పీర్జాదీగూడ నగర శివారు ప్రాంతాలు కావడంతో శరవేగంగా అభివృద్ధి సాధించాయి. రియల్టర్లు భూములను కొనుగోలు చేసి వెంచర్లను ఏర్పాటు చేశారు. చట్టబద్ధంగా వినియోగదారులకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారు ప్లాట్లు కొనుగోలు చేసి సొంతింటి కల నెరవేర్చుకున్నారు. దాదాపు 30 కాలనీలలో ఏడు వేల కుటుంబాలు నివసిస్తున్నాయి. 2018 వరకు అంతా సాఫీగానే ఉన్నా ఆ తర్వాతే అసలు కథ మొదలైంది. 2018లో ఓ వ్యక్తి కాలనీలు ఉన్న భూములన్నీ వక్ఫ్ భూములని ఫిర్యాదు చేయడంతో ఆ భూముల రిజిస్ట్రేషన్‌లు నిలిపివేశారు. దీంతో 7వేల కుటుంబాల వారు జేఏసీగా ఏర్పడి పోరాటం మొదలు పెట్టారు. 2022 సంవత్సరంలో 30 కాలనీల్లో ఉన్న భూములన్నీ ప్రభుత్వ నిషేధిత జాబితాలో చేర్చడంతో కాలనీలలో ఇల్లు కట్టుకున్న వారి భవిష్యత్ అంధకారంగా మారింది. జేఏసీ తరఫున పోరాటాలు చేసినా పాలకుల నుంచి, ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో వారి రోదన అరణ్య రోదనగా మారింది. తమ సమస్యను ఎమ్మెల్యే నుంచి ఎంపీ వరకు ఎవరికి విన్నవించుకున్నా పరిష్కారం కాకపోవడంతో వారు తమ సమస్యపై పాలకులు స్పందించాలని డిమాండ్ చేస్తూ ఏకంగా 88 నామినేషన్లు వేశారు. శుక్రవారం కాలనీల వాసులు కీసరలోని ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి నామినేషన్లను దాఖలు చేశారు. మేడ్చల్ నియోజకవర్గంలో మొత్తం 116 మంది నామినేషన్లు వేయగా అందులో 88 మంది బోడుప్పల్ 30 కాలనీలకు చెందిన వారే.

ప్రభుత్వానికి తమ సమస్య తెలియాలనే..



మేం ఎన్నికలలో విజయం సాధిస్తామని నామినేషన్ వేయలేదు. మా సమస్య వచ్చే ప్రభుత్వానికి తెలియాలనే మూకుమ్మడి నామినేషన్లు వేశాం. ఎన్నికల ద్వారానైన మా సమస్య ప్రభుత్వం దృష్టికి పోతుందని అనుకుంటున్నాం.

– శ్రీధర్‌రెడ్డి, ఐక్యకార్యాచరణ సమితి అధ్యక్షుడు

పాలకులు పట్టించుకోవడం లేదు..



పాలకులు పట్టించుకోకపోవడం వల్లే 88 మంది నామినేషన్లు వేశారు. సమస్యను మంత్రి మల్లారెడ్డికితో పాటు అందరు పాలకులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదు. మా సమస్య పట్టించుకోని నేతలకు ఓటు ద్వారా బుద్ధి చెబుతాం

– కుంభం కిరణ్‌కుమార్, కార్పొరేటర్, జేఏసీ కోచైర్మన్

కరెంటిచ్చాం.. పవరివ్వండి..

ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం 5వ డివిజన్‌లో శనివారం ఎన్నికల ప్రచారం చేస్తూ.. ఓ ఇస్త్రీ బండి వద్ద కాసేపు బట్టలు ఇస్త్రీ చేశారు. రజకులకు సీఎం కేసీఆర్ ఉచిత కరెంట్ ఇచ్చారని.. కారు గుర్తుకే ఓటు వేయాలని వారిని అభ్యర్థించారు.

- ఖమ్మం అర్బన్

సంతకం ప్రత్యేకతను చాటుతుంది. అందుకేనేమో.. నాగార్జునసాగర్ అసెంబ్లీ సీటు నుంచి నామినేషన్ దాఖలుచేసిన జానారెడ్డి (కాంగ్రెస్), నోముల భగత్ (బీఆర్ఎస్).. ఇద్దరూ పత్రాలపై తెలుగులోనే సంతకాలు చేశారు. జానారెడ్డి 1982 నుంచి ఇదే ఆనవాయితీ పాటిస్తుండగా, భగత్ కూడా ఈసారి తెలుగులోనే సంతకం చేశారు. - నిడమనూరు



కాంగ్రెస్ 'పప్పెట్ షో'

ప్రధాని మోదీ హైదరాబాద్‌కు వచ్చిన వేళ కాంగ్రెస్ పార్టీ వినూత్న ప్రచారం చేపట్టింది. కేసీఆర్, ఒవైసీని తోలుబొమ్మల్ని చేసి మోదీ ఆడిస్తున్న చిత్రాలను హైటెక్‌సిటీ, బేగంపేట ప్రాంతాల్లోని ఫుట్ ఓవర్ బ్రిడ్జిలపై ప్రదర్శించింది. అలాగే, 'పదేళ్ల అహంకారం పోవాలి-పదేళ్ల అవినీతిని తరమాలి' నినాదంతో కూడిన కొత్త వీడియోను కాంగ్రెస్ పార్టీ శనివారం విడుదల చేసింది.



పొలిటికల్ దీపావళి... పార్టీల స్వగతాలు!



అదేంటోగానీ దీపావళి బాణాసంచాకు చెందిన అనేక అంశాలు ఈసారి ఎన్నికల్లో బాగా రెలెవెంట్ అయి నప్పాయి. ప్రముఖ నేతల, పార్టీల స్వగతాలూ, స్వభావాలూ, ఆలోచనలూ...ఇవన్నీ తమ స్వగతాలుగా బాణాసంచాల్లో రిఫ్లెక్ట్ అవుతున్న తీరు ఇది.

బీఆర్ఎస్ స్వగతం...

ఎప్పట్నుంచో మన పార్టీ దేదీప్యమానం. మనం జస్ట్ ఓ తాడు పేనితే, అవి 'దీపావళి తాళ్ల'లా మనకు వెలుగులూ, ప్రత్యర్థుల్ని కట్టడి చేసే మోకులయ్యాయి. మనం ఓ చిన్న గోలీ విసిరితే, అది నల్లగా పాంబిళ్లలా పాకి ప్రత్యర్థులను గజగజలాడించింది.

మనమింతగా వెలిగామా! ఎందుకోగానీ తీరా ఎన్నికల ముందే మనకు కొన్ని అపశకునాల బాంబుపేలుళ్లు! మేడిగడ్డను 'తాటాకు బాంబు'అంటూ ప్రాజెక్ట్ చేసినా, లక్ష్మి బ్యారేజీ కుంగి 'లక్ష్మి బాంబు'లా పేలింది. సరిగ్గా ఎలక్షన్ టైము చూసుకుని...సర్రుమంటూ కాళ్లకింది భూచక్రంలా గిర్రుమంది. కనీసం డిసెంబరు మూడు నాటికైనా ఈ గండాలన్నీ తొలగి, మనం మతాబులా వెలగాలి మునుపటిలాగే!

మన వారసులూ 'సిసింద్రీ'ల్లా నిలవాలి ఎప్పటిలాగే!!

కాంగ్రెస్ స్వగతం...

అదేంటోగానీ... నిక్కమైన చక్కటి 'బాంబు'ఒక్కటైన చాలు అని అధిష్ఠానం అనుకుంటుండా...ఒక్కో నియోజకవర్గంలో ఓ వెయ్యిమంది 'థౌజెండ్‌వాలా'ల్లా పటపటా పేల్తారు! అభ్యర్థి ఎంపిక అయ్యేదాకా అందరూ చిటపట, చిటపట, చిటపటలాడుతూనే ఉంటారు. అందర్నీ మనం మన కార్యకర్తలనుకుంటాంగానీ...తామూ నేతలమేనంటూ వాళ్లు 'టెన్ థౌజెండ్‌వాలా'లవుతారు. హమ్మయ్య ఎలాగోలా ఎంపిక పూర్తయ్యిందనుకుంటూ, హాయిగా నిట్టూర్చేలోపు...తోటి పోటీదారును సాటి సీఎంగా ఎంచి, ప్రతివాడూ ఎదుటివాడి సీటు కింద మంటపెట్టి వాణ్ని 'రాకెట్'లా ఎగరేయాలని చూస్తారు. ఒక్కొక్కడు పైపైకెగిరాక...అక్కడా అనేక విన్యాసాలతో రంగురంగుల గోళాల్ని విరజిమ్ముతుంటాడు. అవి ఉల్కాపాతాల్లా సీఎమ్ కుర్చీని తాకి, తమ అవకాశాల్నెక్కడ గండికొడతాయోనంటూ అందరూ భయపడతుంటారు.

కమ్యూనిస్టులు...

రాజకీయ దీపావళిలో మనకూ బోల్డంత ప్రాధాన్యముందని మనమూ అనుకుంటామా?! కానీ వాస్తవం వేరు. కనీసం మనల్ని దీపావళి అగ్గిపెట్టిలోని వెలుగుపూల అగ్గిపుల్లల్లాగా కూడా చూడరు. తమ సొంత బాణాసంచా పేలడానికి పనికొచ్చే కొవ్వొత్తిలా మాత్రమే చూస్తూ...

షుగర్ & పెప్పర్

..:: యాసీన్

మనకెలాంటి వెలుగులూ, శబ్దాలూ అక్కర్లేదనీ... కేవలం వాళ్ల కోసమూ, వాళ్ల బాణాసంచాలు వెలగడం కోసమే మనం కొవ్వొత్తుల్లా కాలి, కారి, కరిగిపోతూ త్యాగం చేయాలనుకుంటారు ఈ పొరుగు పార్టీల వాళ్లు. ప్చ్.

బీజేపీ...

అసలు...ఏ బాంబు వెలగాలన్నా కాకరపువ్వొత్తినే కాల్చి మంట అంటిస్తారు కదా. అసలీ కాకరపువ్వొత్తిని కాకరపువ్వొత్తి అనే ఎందుకనాలి? మన పార్టీ గుర్తు 'కమలం'కదా. కాబట్టి ఇకపై కాకరపువ్వొత్తిని 'కమలం పువ్వొత్తి'అనే అనాలంటూ... 'దీపావళి'సందర్భంగా ఓ రివల్యూషనరీ రిజల్యూషన్ తీసుకోవాల్సిందే మనం. అలా ఎలా కుదురుతుందంటూ మన కాళ్లలోనే పేలేలా ఎవ్వరూ బాంబులు పేల్చకండి. అసలిప్పటివరకు మనం మార్చని పేరంటూ ఏదైనా ఉందా? పథకాలూ, చట్టాల పేర్లూ, వీధుల-నగరాల పేర్లూ మార్చాం. ఆఖరికి...వాళ్లెవరో తమ కూటమికి పెట్టుకున్నారంటూ, ఇంగ్లిష్‌లో పలికాల్సిన సొంతదేశం పేరు కూడా ప్రాంతీయ భాషల్లోకే మార్చి పలుకుతున్నప్పుడు కాకరపువ్వొత్తిని... 'కమలం-పువ్వొత్తి'అని మార్చి పిలిస్తే పోయేదేముంది, ఒక కీలక బాణాసంచాకు మన పార్టీ గుర్తు పేరును చిరస్థాయిగా నిలిచిపోయేలా చేయడం తప్పా?

ఇక సామాన్యుడి స్వగతం...

సరే...అన్ని పార్టీలూ బాణాసంచా కాంతులతో ఏదోరకంగా వెలుగుతున్నవే కదా. మరి సామాన్యుడికి మిగిలేదేమిటి, దీపావళినాటి బాంబుల కాలుష్యపు పొగ, నుసి తప్ప! ఆ మర్నాడు వీధుల నిండా బాణాసంచాకు వాడిన కాగితాల చుట్టల వ్యర్థాలు తప్ప! అందుకే...ఇప్పటికైనా తమ బతుకులు వెలిగేపోయేలా ఆలోచించి ఓటేయ్యాలంటూ...ప్రతి సాటి ఓటరుకూ, మరో సామాన్య ఓటరు చేసుకుంటున్న విజ్ఞప్తులివి. తమ బతుకులు చీదేసిన చిచ్చుబుడ్డీలు కాకూడదంటూ చేస్తున్న వినతులివి.



మిజోరంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఘట్టం ముగిసింది. మిగతా రాష్ట్రాల్లో ఎన్నికల వేడి పతాక స్థాయికి చేరింది. ఛత్తీస్‌గఢ్‌లో ఒకటో దశ పోలింగ్ ముగిసింది. అక్కడి మిగతా స్థానాలతో పాటు మధ్యప్రదేశ్‌లో మొత్తం సీట్లకు ఐదు రోజుల్లో పోలింగ్ జరగనుంది. ఆ రెండు రాష్ట్రాల్లో మాదిరిగానే రాజస్థాన్‌లో కూడా అధికార కాంగ్రెస్, బీజేపీ హోరాహోరీ తలపడుతున్నాయి. నవంబర్ 25వ తేదీన పోలింగ్. 10 రోజుల్లో ప్రచారానికి తెర కూడా పడనుంది. బీజేపీ తరఫున ప్రధాని మోదీతో పాటు అగ్ర నేతలంతా నెల రోజులుగా ప్రచార బరిలోనే ఉన్నారు. కొద్ది రోజులుగా రాష్ట్రమంతటా ముమ్మురంగా కలియదిరుగుతున్నారు. కానీ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ మాత్రం ఇప్పటిదాకా రాజస్థాన్‌లో అసలు ప్రచారానికే రాకపోవడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఆయన దీపావళి తర్వాత బరిలో దిగుతారని కాంగ్రెస్ పైకి చెబుతున్నా, లోలోపల దీనిపై ఆ పార్టీ నేతల్లోనూ ఆవేదనే తొంగిచూస్తోంది. కాంగ్రెస్ ఓటమి ఖాయమని అర్థమయ్యే రాజస్థాన్‌కు రాహుల్ దూరంగా ఉంటున్నారంటూ బీజేపీ ఎద్దేవా చేస్తోంది. అందుకే సోదరి ప్రియాంకతో నామమాత్రంగా ప్రచారం చేయించి మమ అనిపిస్తున్నారంటోంది...

రాహుల్ ఎక్కడ?

రాజస్థాన్ ప్రచారంలో కాలుమోపని వైనం

- ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపుతోంది
- కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల్లో ఆవేదన
- ఓటమి ఖాయమనే ముఖం చాటు: బీజేపీ



రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ స్టార్ ప్రచారకుల జాబితాలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ తర్వాత మూడో స్థానంలో ఉన్నది రాహులే. ఖర్గే రెండు మూడుసార్లు రాష్ట్రంలో ప్రచారంలో పాల్గొన్నారు. ప్రియాంక గాంధీ కూడా రెండు ర్యాలీల్లో ప్రసంగించారు. కానీ రాహుల్ మాత్రం రాష్ట్రంలో అడుగు పెట్టి ఏకంగా నెలన్నర దాటింది! ఆయన చివరిసారిగా సెప్టెంబర్ 23న జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ కార్యకర్తల భేటీలో పాల్గొన్నారు. ఇంత హోరాహోరీగా జరుగుతున్న ఎన్నికల్లో పార్టీ తరఫున అన్నీ తానై ప్రచార భారం మోయాల్సిన ఆయన ఎందుకిలా దూరంగా ఉంటున్నారన్న దానిపై రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది...

తెలంగాణకు వెళ్లారుగా: బీజేపీ

రాహుల్ గైర్హాజరీకి రాజస్థాన్ కాంగ్రెస్ వర్గాలు చెబుతున్న కారణాలు కూడా పెద్దగా నమ్మశక్యంగా లేవన్న అభిప్రాయం వినిపిస్తోంది. రాజస్థాన్ కంటే ముందుగా పోలింగ్ జరుగుతున్న మిగతా రాష్ట్రాల్లో ప్రచారంలో రాహుల్ బిజీగా ఉన్నారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి సుఖిందర్‌సింగ్ రణ్‌ధవా చెప్పుకొచ్చారు. అందుకే ప్రస్తుతానికి ఆయన రాష్ట్రంపై దృష్టి పెట్టడం లేదన్నారు. కానీ ఇది సాకు మాత్రమేనని బీజేపీ అంటోంది. రాజస్థాన్ తర్వాత ఐదు రోజులకు నవంబర్ 30న పోలింగ్ జరగనున్న తెలంగాణలో రాహుల్ ముమ్మరంగా ప్రచారంలో పాల్గొంటున్న విషయాన్ని ప్రస్తావిస్తోంది. రాజస్థాన్‌లో కాంగ్రెస్ విజయంపై రాహుల్‌కు పెద్దగా నమ్మకం లేనట్టుందన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లోనే సాగుతోంది! సెప్టెంబర్‌లో ఢిల్లీలో ఓ కార్యక్రమంలో రాహుల్ మాటలు కూడా దీన్ని బలపరిచేవిగానే ఉండటం విశేషం. 'మేం మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ల్లో కచ్చితంగా గెలుస్తున్నాం. తెలంగాణలోనూ విజయ సూచనలున్నాయి' అని చెప్పిన ఆయన, 'రాజస్థాన్‌లో బహుశా గెలుస్తామేమో' అంటూ ముక్తాయించారు. ఆయన నుంచి ఇలాంటి వ్యాఖ్యలను ఊహించలేదంటూ అప్పట్లోనే రాజస్థాన్ కాంగ్రెస్ వర్గాలు ఆవేదన వెలిబుచ్చాయి!

ఆనవాయితీ మార్చాలనుకుంటే...

నిజానికి రాజస్థాన్‌లో ప్రతి ఐదేళ్లకూ ప్రభుత్వం మారడం ఆనవాయితీ. కానీ ఈసారి ఎన్నికలకు ముందు దాకా విపక్ష బీజేపీలో అంతర్గత పోరు గట్టిగానే కొనసాగింది. దానికి తోడు సీఎం అశోక్ గహ్లోత్ కొద్ది నెలలుగా వరుసబెట్టి ప్రజాకర్షక పథకాలను ప్రకటించారు. కనుక అధికార పార్టీ ఓడిపోయే ఆనవాయితీని ఈసారి మార్చగలమని రాష్ట్ర కాంగ్రెస్ కార్యకర్తలు అప్పట్లో భావించారు. తీరా ఎన్నికలు సమీపించే సమయానికి బీజేపీలో ఇంటి పోరు సద్దుమణిగింది. ఇటు చూస్తే ప్రధాన నాయకుడే రాష్ట్రం వైపు తొంగి కూడా చూడకపోవడం వారిలో నిరాశను పెంచుతోంది.

గహ్లోత్-పైలట్ కుమ్ములాటలూ కారణమే!

రాజస్థాన్‌కు రాహుల్ కాస్త దూరంగా ఉండటానికి సీఎం గహ్లోత్, యువ నేత సచిన్ పైలట్ మధ్య తీవ్ర విభేదాలు కూడా కారణమని రాష్ట్ర కాంగ్రెస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఎవరికి పట్టున్న ప్రాంతంలో ప్రచారానికి వెళ్లినా రెండోవారిని బాధపెట్టినట్టు అవుతుందన్న భావన బహుశా ఆయనలో ఉండవచ్చని చెబుతున్నారు. పైగా గతేడాది కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టాలన్న సోనియా ఆదేశాన్ని కూడా గహ్లోత్ బేఖాతరు చేయడం తెలిసిందే. దీనిపైనా రాహుల్ అసంతృప్తిగా ఉన్నారని ఏఐసీసీ వర్గాలంటున్నాయి. కారణమేదైనా ప్రచార పర్వంలో రాహుల్ గైర్హాజరు ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపడం ద్వారా కాంగ్రెస్ విజయావకాశాలను దెబ్బ తీస్తోందన్న ఆందోళన ఆ పార్టీ నేతలతో పాటు కార్యకర్తల్లో కూడా వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో ఆయన దీపావళి అనంతరం నిజంగానే ప్రచారానికి వచ్చినా పెద్దగా ఒరిగేదేమీ ఉండదంటూ పలువురు కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు ఆ నైరాశ్యానికి అద్దం పట్టేలానే ఉన్నాయి!

బస్తర్‌లో 404 సార్లు చక్కర్లుకొట్టాయి!

- ఎన్నికల సిబ్బందిని తరలించిన వాయుసేన హెలికాప్టర్లు
- ఆరు రోజులు అవిశ్రాంతంగా పనిచేసిన వైనం



రాయ్‌పూర్: నక్సల్ ప్రభావిత ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లాలో ఎన్నికల నిర్వహణ నిజంగా కత్తిమీద సామే. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలంటే ముందుగా ఎన్నికల సిబ్బందిని క్షేమంగా పోలింగ్ స్టేషన్‌లకు పంపించాలి. పోలింగ్ పూర్తయ్యాక ఈవీఎం యంత్రాలుసహా సిబ్బందిని తిరిగి సురక్షితంగా తీసుకురావాలి. నక్సల్స్ మందుపాతరలు, మెరుపుదాడులకు పేరుగాంచిన బస్తర్ జిల్లాలో సిబ్బంది తరలింపు సవాళ్లతో కూడుకున్నదే. అందుకే ఈసారీ రోడ్డు మార్గంలోకాకుండా వాయుమార్గంలో సిబ్బందిని తరలించి శెభాష్ అనిపించుకుంది భారత వాయుసేన. రాష్ట్రంలో తొలి దఫా ఎన్నికలు జరిగిన నవంబర్ 7వ తేదీన 20 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహించడం తెల్సిందే. ఈ నియోజకవర్గాల్లో అత్యంత సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లకు 860 మందికి పైగా సిబ్బందిని తరలించేందుకు వాయుసేన తన ఎంఐ–17 హెలికాప్టర్లను రంగంలోకి దించింది. ఎనిమిది హెలీకాప్టర్లు ఆరు రోజులపాటు ఇలా ఎన్నికల సిబ్బంది తరలింపులో అవిశ్రాంతంగా పనిచేశాయి. 'సిబ్బంది తరలింపు కోసం హెలికాప్టర్లు 404 సార్లు రాకపోకలు సాగించాయి. విధి నిర్వహణలో పోలింగ్ సిబ్బంది మాత్రమే కాదు వాయుసేన హెలికాప్టర్లు తమ నిబద్ధతను మరోసారి చాటిచెప్పాయి' అని ప్రశంసిస్తూ ఛత్తీస్‌గఢ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ తన సామాజిక మాధ్యమ ఖాతా 'ఎక్స్'లో ట్వీట్‌చేశారు. 'బస్తర్ ప్రాంతంలోని సుక్మా, బీజాపూర్, కాంకేర్, దంతేవాడ, నారాయణ్‌పూర్ జిల్లాలో 156 పోలింగ్ స్టేషన్లలో విధులు నిర్వర్తించిన 860కిపైగా సిబ్బందిని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ తన హెలికాప్టర్లలోనే తరలించింది' అని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి. సుందర్‌రాజ్ చెప్పారు.

హెలికాప్టర్లపైకీ నక్సల్ కాల్పులు !

2008 అసెంబ్లీ ఎన్నికల్లో సిబ్బందిని తరలిస్తున్న హెలికాప్టర్లపైకీ నక్సల్స్ కాల్పులు జరిపారు. ఆనాడు బీజాపూర్ జిల్లాలోని పెడియా గ్రామంలో ఓటింగ్ యంత్రాలు, సిబ్బందితో వెళ్తున్న ఒక హెలికాప్టర్ పైకి నక్సల్స్ కాల్పులు జరపగా కాక్‌పిట్‌లోని ఫ్లైట్ ఇంజనీర్ సర్జెంట్ ముస్తఫా అలీ మరణించారు. వెంటనే అందులోని కెప్టెన్ స్క్వాడ్రన్ లీడర్ టీకే చౌదరీ చాకచక్యంగా అది కూలిపోకుండా చూసి సురక్షితంగా జగ్దల్‌పూర్ పట్టణంలో ల్యాండ్‌చేశారు.

వరి, గోధుమలకు మరింత 'మద్దతు'

- 'లాడ్లీ బెహనా' లబ్ధిదారులకు పక్కా ఇళ్లు
- రూ.450కే వంట గ్యాస్ సిలిండర్
- మధ్యప్రదేశ్ ఎన్నికల మేనిఫెస్టోలో బీజేపీ కీలక హామీలు



భోపాల్‌లో బీజేపీ మేనిఫెస్టోను విడుదలచేస్తున్న పార్టీ చీఫ్ నడ్డా, మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ తదితరులు

భోపాల్: మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఈనెల 17న జరగనున్న ఎన్నికలకు గాను బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) గోధుమలకు రూ.2,700, వరి ధాన్యానికి రూ.3,100 చెల్లిస్తామని ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'లాడ్లి బెహనా'పథకం లబ్ధిదారులకు పక్కా ఇళ్లు, ప్రతి కుటుంబంలో కనీసం ఒకరికి ఉద్యోగాలు, లేదా స్వయం ఉపాధికి అవకాశం. నిరుపేద కుటుంబాల బాలికలకు పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు, పేద విద్యార్థులకు 12వ తరగతి వరకు ఉచిత విద్య, స్కూల్ యూనిఫాం, పుస్తకాలు, బ్యాగులు కొనుక్కునేందుకు ఏడాదికి రూ.1,200 అందజేత, లాడ్లి బెహనా, 'పీఎం ఉజ్వల'పథకాల లబ్ధిదారులకు రూ.450కే ఎల్పీజీ సిలిండర్ వంటి కీలక హామీలను రాష్ట్ర ప్రజలకు ఇచ్చింది.ఈ మేరకు ఎన్నికల హామీలతో కూడిన 96 పేజీల 'సంకల్ప్ పత్ర'ను బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర పార్టీ చీఫ్ వీడీ శర్మ, సీఎం చౌహాన్ తదితరుల సమక్షంలో శనివారం విడుదల చేశారు. బీజేపీకి మరోసారి అవకాశమిస్తే మేనిఫెస్టోలోని ప్రతి హామీనీ తు.చ. తప్పక అమలు చేస్తామన్నారు. మేనిఫెస్టో అమలుపై ప్రత్యేకంగా నిఘా ఉంచుతుందని తెలిపారు. మధ్యప్రదేశ్ అభివృద్ధికి మేనిఫెస్టోను రోడ్ మ్యాప్‌గా మారుస్తామని సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. అన్ని హామీలను అమలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను తీర్చేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ప్రకటించారు.

- రాష్ట్రంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ), ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) ఏర్పాటు.
- గిరిజనుల సాధికారిత సాధనకు రూ.3 లక్షల కోట్లతో కొత్తగా ఆరు ఎక్స్‌ప్రెస్ వేల నిర్మాణం.
- సీఎం కిసాన్ కల్యాణ్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్‌ల ద్వారా రైతులకు ఏడాదికి రూ.12 వేలు పంపిణీ.
- ఆహార ధాన్యాలతో పాటు ఆవనూనె, పప్పులు, పంచదార సబ్సిడీపై అందజేత.
- అర్హులైన కుటుంబాలకు పీఎం ఆవాస్ యోజన, సీఎం జన్ ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణం.
- రాష్ట్రంలో 13 సాంస్కృతిక కారిడార్ల ఏర్పాటు. శక్తి పీఠాల నవీకరణ
- మధ్యప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను ఏడేళ్లలో రూ.45 లక్షల కోట్లకు పెంచడం.
- ప్రజల ఆదాయాన్ని రెట్టింపు చేయడం, రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను రప్పించడం.
- ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి ఒక వైద్య కళాశాల మంజూరు. అదనంగా 2వేల మెడికల్ సీట్ల మంజూరు.
- ప్రతి జిల్లాలో ఒక నర్సింగ్ కళాశాల స్థాపన.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 602/A, Rampur Village, Dharmasagar Mandal, Warangal dist - 506151, T.G. and Printed at Jagati Publications Limited,Survey No. 602/A, Rampur Village, Dharmasagar Mandal, Warangal dist - 506151.
Editor: V.Murali,(Responsible for selection of News under the PRB Act) Phone No. 08711-223111, Fax No.08711- 223330, RNI Regn No. TEL TEL/2008/23806. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.